ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 13.02.2026 | సంపుటి : 12 సంచిక : 205 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ప్రధాని మోడీ రైతు వ్యతిరేకి



- వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు
- భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్–అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపు తామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

మిగతా 2లో..

## ముందు భారత్‌కు రండి



- ఆ తర్వాతే మీ పిటిషన్‌ను పరిశీలిస్తాం
- విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**బ్యాంకు రుణాలు ఎగవేసి భారత్ నుంచి పారిపోయిన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల (ఎఫ్ఈఓ) చట్టానికి వ్యతిరేకంగా విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించబోమని

మిగతా 2లో..

## మార్చికల్లా 'టిమ్స్' పూర్తి



- ఆలోగా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం
- ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ

**హైదరాబాద్(జనంసాక్షి):**పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు

మిగతా 2లో..



2018

# నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు

## తప్పుని నిరూపించండి • కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ సవాల్

- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగిస్తాం
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం ప్రకటన

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**2018లో తెచ్చిన నిబంధనల మేరకే సింగరేణిలో టెండర్లు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతాం. ఆరో పణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా? సింగరేణి సంస్థ అప్పులు మా హయాంలో పెరగలేదు. సింగరేణికి కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువ. సింగరేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు" అని అన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్‌హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన

మిగతా 2లో..

## 2029లో జమిలి ఎన్నికలు

తెలంగాణలోనూ అప్పుడే: సీఎం రేవంత్‌రెడ్డి




## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

- గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- కేంద్ర నిధులతో కృష్ణా–వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టులకు 500 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తాం
- అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనురు ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలి
- పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి
- 18 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం తీసుకోండి
- యాసంగి ధాన్యం సేకరణ గడువు రెండు నెలలు పొడిగించండి
- బాయిల్డ్ రైస్‌లో అయిదు శాతం నూకకు అనుమతించండి
- 2014-15 బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయండి

2లో..

## పురపోరు.. రిజల్ట్‌డే




- నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 8 గం॥ల నుంచి ప్రక్రియ ప్రారంభం
- లెక్కింపు, ఫలితాల వెల్లడిపై అధికారులకు ఈసీ దిశానిర్దేశం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు శుక్రవారం వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2లో..





## పంచాయతీలకు మరో రూ.387 కోట్లు విడుదల

ఫలించిన మంత్రి సీతక్క వినతి

**హైదరాబాద్(జనంసాక్షి):**గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల్లో కొత్త ఆరోగ్య పథకం

2లో..

# అర్హులందరికీ అక్రిడిటేషన్లు

## జారీ ప్రక్రియపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

- గతానికంటే పారదర్శకంగానే ప్రతి జర్నలిస్టుకూ న్యాయం చేస్తాం
- కార్డుల జారీ నిరంతర ప్రక్రియ, అవసరం మేరకు మరోసారి మీటింగ్
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సచివాలయంలో సంబంధిత అధికారులతో సుదీర్ఘ సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో జి.మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీచేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని

మిగతా 2లో..

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

డీజీపీ బి.శివధర్ రెడి



**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి జరుగుతున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 123 కౌంటింగ్ స్టేషన్లను సిద్ధం చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతను ఏర్పాటు చేసినట్లు డిజిపి పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం 12 వేల మంది పోలీసు బలగాలతో పాటు సాయుధ బలగాలు , క్విక్ రెస్పాన్స్ టీమ్స్ నిరంతరం పహారా కాస్తాయని, అదనపు భద్రత కోసం ప్రతి కౌంటింగ్ కేంద్రాన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచామని, వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను తన కార్యాలయ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తామని వివరించారు. లెక్కింపు కేంద్రాలకు వచ్చే మార్గాలను కఠినంగా నియంత్రిస్తున్నామని, పాస్‌లు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఏదైనా అల్లర్లు లేదా అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో సంబంధిత చట్టాల ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు డిజిపి తెలిపారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తామని, జన సమూహాలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని జిల్లా ఎస్పీలు మరియు పోలీస్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, పోలీసు అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తూ కౌంటింగ్ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో..

# నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

## రైతుల కోసం పోరాడుతా • మోదీపై రాహుల్ ఫైర్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్– అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపిం చారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూ ఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో తాను మాట్లాడిన ఓ వీడియోను రాహుల్ పోస్టు చేశారు."రైతుల జీవనోపాధిని హ రించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరే కమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారు ల ప్రయోజనాలపై రాజీ పడని వ్వం. బుధవారం నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారిని అన్యాయం జరగనివ్వమని అన్నారు.రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్‌కు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి,

మిగతా 2లో..



## వాణిజ్య ఒప్పందం అమలుకు అమెరికా–భారత్‌లు కలిసిపనిచేస్తున్నాయి

ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులపై భారత్ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఇండియా–యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన చేసింది. రెండు దేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఈ ట్రేడ్ డీల్ జరిగినట్లు వెల్లడించింది. ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. ఈ ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో అమెరికా ఇటీవల చేసిన సవరణలు రెండు దేశాల మధ్య భాగస్వామ్య అవగాహనలను ప్రతిబింబిస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు విలేకరుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ట్రేడ్ డీల్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో వైట్ హౌస్ చేసిన మార్పుల

మిగతా 9లో..

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

- శేరిలింగంపల్లి నేతలతో బీఆర్ఎస్ కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):**హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.

మిగతా 2లో..

## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా



- ఉద్యమకారులకు అన్యాయం జరిగింది
- కోదండరామ్ లాంటి వారు ఆలోచన చేయాలి: కవిత

**హైదరాబాద్(జనంసాక్షి):**తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
13.02.2026

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో ప్రపంచస్థాయి విద్యా సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ కేంద్రంగా నిర్మించనున్నగాంధీ సరోవర్ ప్రాజె క్టు శంకుస్థాపన కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కేంద్ర మంత్రితో సౌత్ బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి గురువారం భేటీ అయ్యారు. సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యాలతో పర్యావరణ హితంగా, స్వచ్ఛమైన నీటితో నది ప్రవహించేలా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపడుతున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 100 ఎకరాల రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా... మూసీ నదుల సంగమ స్థలిలో 1948లో జాతిపిత మహాత్మా గాంధీ చితభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు సీఎం తెలియజేశారు. గాంధీజీ ఆశయాలైన శాంతి, ఐక్యత, సుస్థిరాభివృద్ధి, నిరాడంబర జీవనశైలిని అద్దం పట్టేలా గాంధీ సరోవర్ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టును ప్రపంచస్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యావరణ కేంద్రంగా నిలుపుతామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో శాంతి చిహ్నం, జాతీయ మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, చేనేత ప్రోత్సాహక కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు ఫిబ్రవరి నెలాఖరులో చేసే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

**కేంద్ర నిధులతో కృష్ణా-వికారాబాద్ రైలు మార్గం నిర్మించండి**

కృష్ణా-వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయాన్ని మొత్తాన్ని తామే భరిస్తామని ఇప్పటికే తెలియజేసిన విషయాన్ని సీఎం కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్ లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని.. సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంతో పాటు కర్ణాటకలోని పలు సిమెంట్ పరిశ్రమలకు సమీపంలో కృష్ణా ప్రాంతం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. కొడంగల్, టేకల్‌కోడ్, దౌల్తాబాద్‌లను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం వివరించారు. హైదరాబాద్-చెన్నై (778 కి.మీ.), హైదరాబాద్-బెంగళూర్ (586 కి.మీ.), హైదరాబాద్-పుణే (556 కి.మీ.) హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 ఎకరాల స్థలం కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలియజేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైలు మార్గాలని ప్రారంభించాలని సీఎం సూచించారు. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళుతుందని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. దాంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతం అవుతుందన్నారు

**అంతర్జాతీయ ప్రమాణాలతో మమూనూరు ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలి**

తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామూనూరు ఎయిర్‌పోర్ట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్.. ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్‌కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క-సారలమ్మ జాతర మేడారంలో జరుగుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఉమ్మడి వరంగల్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు కేంద్రంగా ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. మామూనూరు నుంచి సాధ్యమైనంత త్వరగా విమాన రాకపోకలు సాగేలా పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. ఆ విమానాశ్రయ ఏర్పాటుకు అదనంగా అవసరమైన 249.82 ఎకరాలు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. వెంటనే అనుమతుల మంజూరు చేయాలని కోరారు. మామూనూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు..

**18 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం తీసుకోండి**

వానాకాలం పంటకు సంబంధించి తాము అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకోవాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కలిశారు. వానా కాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎల్ఎంటీ) అనుమతించారని.. కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో అదనంగా 18 ఎల్ఎంటీలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్ సీఐ సేకరించాలని కేంద్ర మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు. 2024-25 యాసంగి పంటకు సంబంధించి 5 శాతం నూకతో అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి జోషిని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. 2024-25 వానా కాలం పంటకు సంబంధించి కస్టమ్స్ మిల్లింగ్ రైస్‌కు ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు నిర్దేశించారని, దానిని మరో రెండు నెలలు పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ అక్రిడిటేషన్లు

నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు, 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661, 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల్లో కొత్త ఆరోగ్య పథకం

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు కొత్త ఆరోగ్య పథకాన్ని 15 రోజుల్లో ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకంపై చర్చించారు. ఉద్యోగుల మూల వేతనంలో 1.5శాతం ఆరోగ్య పథకానికి చెల్లించేలా నిర్ణయించారు. ఉద్యోగులు చెల్లించిన అంతే మొత్తం ప్రభుత్వం కూడా చెల్లించేలా ట్రస్టు నిర్ణయించింది. కొత్త హెల్త్ స్కీమ్‌కు ఉద్యోగులు ఏటా రూ.528 కోట్లు, ప్రభుత్వం కూడా తన వాటాగా రూ.528 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఈహెచ్ఎస్ ట్రస్టు అంచనా వేసింది.నూతన ఈహెచ్ఎస్ వివరాలను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు.. వారి డిపెండెంట్లు 12.84లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు... భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా.. పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఇఊూ వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామన్నారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందు భారత్‌కు రండి

బాంబే హైకోర్టు వెల్లడించింది. పరారీలో ఉన్న విజయ్ మాల్యా భారత్‌కు తిరిగి వచ్చే వరకు ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించేది లేదని స్పష్టం చేసింది."పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడు విజయ్ మాల్యా మొదట భారత్‌కు తిరిగి రావాలి. ఆ తర్వాత మేము వెంటనే అతని పిటిషన్‌ను విచారించడం ప్రారంభిస్తాం. మాల్యా తిరిగి రాకపోతే మేము ఈ పిటిషన్‌ను ఎందుకు విచారించాలి? దీని వల్ల ఏమి సాధిస్తాం." అని బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.అలాగే మాల్యా విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా అదే వైఖరిని తీసుకుంది. విజయ్ మాల్యా భారత్‌కు తిరిగి రావాలని కోరుతున్నామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హైకోర్టుకు తెలిపారు. మాల్యా అభిప్రాయాలు ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నామని అన్నారు. మాల్యా రుణాలు తీసుకున్నట్లు ఒప్పుకున్నారని, ఆ లోన్లను అతను ఎప్పుడు, ఎలా తిరిగి చెల్లిస్తారో వంటి విషయాలను తెలియజేయాలని కోరారు. మాల్యా అభిప్రాయాలను తాము వినడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## జాహ్నవి కందుల మృతి చెందిన కేసులో కీలక పరిణామం

### కుటుంబానికి రూ.262 కోట్ల పరిహారం



**వాషింగ్టన్(జనంసాక్షి):**సియాటెల్: అమెరికాలో పోలీసు అధికారి నిర్లక్ష్యం వల్ల తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల మృతి చెందిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె కుటుంబానికి 29 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.262 కోట్లు) పరిహారం చెల్లించేందుకు సియాటెల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సిటీ అటార్నీ ఎరికా ఇవాన్స్ బుధవారం (అమెరికా కాలమానం ప్రకారం) ప్రకటన విడుదల చేశారు. "జాహ్నవి కందుల మృతి అత్యంత బాధాకరం. ఈ సెటిల్మెంట్‌తో ఆమె కుటుంబానికి కాస్తయినా ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నాం" అని సియాటెల్ అటార్నీ తమ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, దీనిపై జాహ్నవి కుటుంబం తరఫు అటార్నీ నుంచి ఇంతవరకూ స్పందన రాలేదు. ఈ కేసులో పరిహార ఒప్పందం కోసం ఇరుపక్షాలూ గతవారం కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినట్లు తెలిసింది.

## మాదాపూర్‌లో మరో భారీ ఆపరేషన్..

**రూ.2,200 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా**

**హైదరాబాద్(జనంసాక్షి):** మహా నగరంలో హైడ్రా మరో భారీ ఆపరేషన్ నిర్వహించింది. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సమీపంలోని మొండికుంటలో ఆక్రమణలను తొలగించి రూ.2,200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించింది. సర్వే నంబరు 53లోని మొండికుంటతో పాటు, సర్వే నంబరు 55లోని ప్రభుత్వ భూమి ఎకరాల కొద్దీ ఆక్రమణకు గురవుతోందని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో విచారించింది. దాదాపు 11 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆలయాన్ని హద్దుగా చూపించి కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడినట్టు నిర్ధరించారు. ఆలయం హద్దుగా పలు షాపులు, మెకానిక్ షెడ్లులు, ఐరన్ స్టీల్ షాపు ఇలా పలు రకాల షెడ్డులు వేసి వ్యాపారాలు చేస్తున్నట్టు గుర్తించారు. 30కి పైగా ఉన్న షాపుల ద్వారా నెలకు రూ.లక్షల్లో అద్దె వసూలు చేస్తూ కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నట్టు అధికారులు గుర్తించారు. కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. మొండికుంటతో పాటు.. అక్కడి ప్రభుత్వ భూమి ఆక్రమణలపై జనవరి 31న హైడ్రా విచారణ చేపట్టింది. రెవెన్యూ అధికారులతో పాటు.. కబ్జాలకు పాల్పడిన వారు కూడా సమావేశంలో పాల్గొన్నారు. వారి సమక్షంలోనే.. ఆక్రమణలు జరిగినట్టు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ చిత్రాలను పరిశీలించి కూడా ఆక్రమణలు జరిగినట్టు నిర్ధరించారు. ఇదే విషయాన్ని హైడ్రా.. కబ్జాదారులకు వివరించింది. వారికి కొంత సమయం ఇచ్చిన హైడ్రా.. గురువారం ఆక్రమణలు తొలగింపు చేపట్టింది. వందల సంఖ్యలో ఉన్న తాత్కాలిక షెడ్డులను భారీ బందోబస్తు మధ్య హైడ్రా తొలగించింది. ఆక్రమణలు తొలగించిన చోట పార్కులను అభివృద్ధి చేయాలని స్థానికులు హైడ్రా అధికారులను కోరారు. చెరువును అభివృద్ధి చేసి సుందరీకరించాలని అభ్యర్థించారు.

## నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు

ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టుకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపా దిస్తానని తెలిపారు.2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి : తన ప్రభుత్వంలో నూటికి నూరు శాతం ఫోన్‌ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత

దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు.బి ఎన్ ఎస్ ఎస్ 163 ప్రకారంగా.... కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఎక్కువ మంది గుమికూడటం, ఆయుధాలు ధరించడం వంటి చర్యలపై నిషేధం అమలులో ఉంటుందన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని డిజిపి పేర్కొన్నారు. ఈ మొత్తం ప్రక్రియ విజయవంతంగా ముగిసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రజలు పోలీసు యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు. "రైతుల జీవనోపాధిని హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం. బుధవారం నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను.

## మార్చి రెండో వారానికల్లా 'టిమ్స్'

అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు.

## 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**త్రివిధ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు కేంద్రం ఓకే చెప్పింది. రూ.3.60 లక్షల కోట్ల వ్యయంతో ఫ్రాన్స్‌తో అతిపెద్ద రక్షణ ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 114 రఫేల్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదించిందని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల 18న భారత పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ కొనుగోలుకు రక్షణశాఖ నుంచి ఆమోదం లభించించడం గమనార్హం. అయితే, ఏడాది చివరి నాటికి ఈ కొనుగోళ్ల కోసం ఇరు దేశాల మధ్య అధికారిక ఒప్పందం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ 114లో 88 సింగిల్ సీట్, 26 ట్విన్ సీట్ వేరియంట్లు భారత వాయుసేన (ఎంఈ)లో విధులు నిర్వర్తించనున్నాయి. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబ్లీ వంటి వాటి కోసం ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్.. భారత్‌లోని ప్రయివేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోనుంది. భారత వాయుసేన వద్ద ఇప్పటికే 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.



# పురపోరు.. రిజల్ట్‌డే..

ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటిం చనున్నారు.ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్‌ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు.నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు.46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కా ర్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుం డంలో 69.32, మహబూబ్‌న గర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరి గింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్?లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.

**ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం**

రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు.

# ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలే నన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు

## రైతుల ప్రయోజనాలపై మోడీ అబద్దాలు

దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణ గురించి మోడీ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్-అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. అమెరికా మన దేశంలోకి సబ్సిడీతో కూడిన వస్తువులను కుమ్మరిస్తుందని, ఫలితంగా మన రైతులు తమ ఉత్పత్తులను విక్రయించలేరని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడతామంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీని విలేకరులు ప్రస్తావించగా 'అది అబద్ధం చెబుతోంది. వారు ఏమైనా చెప్పుకోనివ్వండి. నిరసనలు తప్పవు' అని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను గ్రామాలలో రైతులు దగ్ధం చేస్తారని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలుపుతారని అన్నారు. 'మా ట్రాక్టర్లకు ఢిల్లీ ఎంతో దూరంలో లేదు. అవి సిద్ధంగానే ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు.




# కార్మికుల నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

- టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుష్కర కాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని, ఒకప్పుడు ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సమయంలో మాజీ ప్రధాని తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసి ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడిందని అన్నారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం పారిశ్రామిక రంగం అభివృద్ధికి బాటలు వేసి, ఎనిమిది గంట పని కి చట్టబద్ధత కల్పించి కార్మికుల హక్కులను కాపాడిందని తెలిపారు. నేటి అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ రంగం, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం కావడం తథ్యమని జోస్యం చెప్పారు. అబ్కి బార్ చార్ సావ్ అన్నవాళ్ళని 200 సవ్ కి పరిమితం చేశామని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న ప్రజా పాలన రానున్న రోజుల్లో దేశంలో ప్రజలందరికీ అందించడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని అన్నారు. అందుకోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని. బీజేపీ ప్రభుత్వం అనుకరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికులకు అండగా నిలిచి వారి అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నామని సామల్ కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ, సీపీఎం, ఐఎన్‌టీయూసీ, లేబర్ సెల్, కర్షక సంఘాలు పాల్గొని ధర్నా అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

# ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలి

- ప్రజా ఆకాంక్షలు నెరవేర్చేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలి
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేకాధికారి జయేష్ రంజన్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ట్రై కార్పొరేషన్ ప్రజలకు సుపరిపాలన అందించాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ అనంతరం తొలి సాధారణ స్టాండింగ్ కమిటీ గురువారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మొట్టమొదటి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మూడు ఎజెండా అంశాలపై చర్చించారు. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పునర్వ్యవస్థీకరణ, సైబరాబాద్, మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్‌గా మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ఏర్పాటు, శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు జీహెచ్ఎంసీ పరిధిలో కొనసాగింపు. ప్రతి కార్పొరేషన్‌కు ప్రత్యేక కార్పొరేట్ హోదా, చట్టబద్ధ హక్కులు, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు సిబ్బంది కేటాయింపు వంటి అంశాలపై చర్చించారు. సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు తలా రూ.500 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపు వంటి మూడు ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. అనంతరం పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డు లు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, వాటర్ లాగింగ్ పాయింట్ లు, పరిష్కారం, మౌలిక సదుపాయాలు, కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లకు సిబ్బంది కేటాయింపు, ఎస్ఆర్‌డీపీ, ఎన్‌డీపీ, హెచ్-సిటీ, మాన్ సూన్ సన్నద్ధత, వీధి లైట్ల పనితీరు, పబ్లిక్ గ్రీవెన్స్ రెస్పాన్స్ మెకానిజం, రోడ్ సెఫ్టీ డ్రైవ్ వంటి పనుల పురోగతి పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ కమిషనర్ , అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్‌లు, విభాగాల ఉన్నతాధికారులకు నగరంలో పౌర సేవలను మరింత మెరుగుపరిచేందుకు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్ ల నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు లభించిన గొప్ప అవకాశంగా అధికారులు భావించాలని చెప్పారు. ప్రజలకు మరింత చేరువుగా అందుబాటులో ఉంటూ వేగంగా సేవలందించే ఉద్దేశంతో ప్రభుత్వ జోనల్ లను పునర్వ్యవస్థీకరించిందన్నారు. చిత్తశుద్ధి , అంకితభావంతో పనిచేస్తూ ఆరు నెలల్లో ఈ వ్యవస్థను పటిష్టం చేస్తూ ఎన్నడూ చేయలేని విధంగా ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా ప్రభావంతంగా పని చేయాలన్నారు. సర్కిల్ , వార్డుల లో క్షేత్ర స్థాయిలో అర్బన్ గవర్నెన్స్ లో అమేజింగ్ చేంజ్ తీసుకురావాలి అన్నారు. రానున్న 6 నెలల్లో పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. నాలా ల డీ సిల్టింగ్ పనులను త్వరగా ప్రారంభించాలని చెప్పారు. నగరంలో గుంతలు లేకుండా, స్ట్రీట్ లైట్ లు వెలిగేలా చూడాలన్నారు.

### సీజీజీ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్

జీహెచ్ఎంసీ మూడు కార్పొరేషన్ గా పునర్వ్యవస్థీకరణ అయిన నేపథ్యంలో అస్సెట్, లయబిలిటీ లు, మ్యాన్ పవర్ ను తార్కికంగా మూడు కార్పొరేషన్ లకు కేటాయించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. కేటాయింపులు, ఒప్పందాలు వంటి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా స్టడీ చేసి శాస్త్రీయంగా కేటాయింపులు వచ్చే 10 రోజుల్లో టాస్క్ ఫోర్స్ చేయనుందని తెలిపారు. ఐటీ సహా కొన్ని శాఖల్లో మంచి పనితీరు కనబరిచిన ఫలితాలు రావాలంటే కొంత కాలం వేచి చూడాల్సి వస్తుందన్నారు. కార్పొరేషన్‌లో చక్కగా పనిచేస్తే చాలా మట్టుకు ఇన్ స్టంట్ రిజల్ట్స్.... విజిబుల్ ఇంపాక్ట్ ఉంటుందన్నారు. అర్బన్ గవర్నెన్స్ లో మార్పు తెచ్చేందుకు ఆరు నెలలు సమయం సరిపోతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్యూర్ ఏరియాలో సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

# కాళేశ్వరంలో మహా శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



**కాళేశ్వరం, ఫిబ్రవరి 13 (జనం సాక్షి ) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శైవ , త్రిలింగ క్షేత్రం కాళేశ్వరం లో ఫిబ్రవరి 14 శనివారం నుండి ఫిబ్రవరి 16 సోమవారం వరకు త్రయాహ్నిక దీక్షగా మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణ అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 14 శనివారం ఉదయం 10 గంటలకు మంగళ వాయిద్యములతో దీపారాధన అనంతరం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సం గ్రహణం, 11 గంటలకు దేవతారాధన, నవ కలశ ఆరాదన, నవగ్రహారాధన జరుపబడునని ఆయన తెలిపారు. వృషభధ్వజారోహణం అగ్ని ప్రతిష్ట రుద్రహవనం రాత్రి ఎనిమిది గంటలకు ఎదురుకోలు సేవ జరుగుతాయని ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ శుభానంద ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణం రాత్రి ఏడు గంటలకు సరస్వతి ఘాటు వద్ద తెప్పోత్సవం జరుపబడునని అలాగే రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ అనంతరం చండీ హోమం, కాలరాత్రి హోమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 16 సోమవారం 8 గంటలకు కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారాలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూర్ణాహుతి సాయంత్రం నాలుగు గంటలకు ఆలు ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణం జరుపబడునని ఆయన తెలిపారు. రాత్రి 8 గంటలకు నాకబలి, నంది వాహన సేవ అనంతరం పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉత్సవాల మూడు రోజులు రాత్రి 8 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరపబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ఏకాగ్రతే విద్యార్థికి విజయ రహస్యం

- మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ




**పర్వతగిరి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ప్రతి విద్యార్థికి ఏకాగ్రతే విజయ రహస్యమని మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం రోజు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ వరంగల్ పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు చేపట్టిన ప్రేరణ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమై వాటిని ఆనందంగా ఎదుర్కోవాలని అన్నారు. పరీక్షలకు సంసిద్ధంగా లేని విద్యార్థి పరీక్షలంటే ఆందోళన చెందుతారని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ముందుగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు రోటరీ క్లబ్ వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వరంగల్ విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధులు అవ్వాలని వంద శాతం ఉత్తీర్ణతని సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జీవితంలో కొన్ని రోజుల కష్టపడితే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని అన్నారు. రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివప్రసాద్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో రోటరీ క్లబ్ విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమం అనంతరం జడ్.పి. హెచ్.ఎస్ పర్వతగిరి 21 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ వారి సహకారం తో అందించిన సైకిళ్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ సంపాదకులుగా డాక్టర్ మడత భాస్కర్, పాఠశాల బృందం రూపొందించిన పాఠశాల మాస పత్రిక “అక్షర వాహిని” జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. పర్వతగిరి కస్తూర్బా పాఠశాల పూర్వ విద్యార్థిని ధరావత్ నికిత ఉన్నత చదువుల కొరకు రోటరీ క్లబ్ వరంగల్ వారిచే ఏర్పాటి చేసిన ఆర్థిక సహకారాన్ని జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి వ్యవహరించగా కార్యక్రమంలో పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్,రోటరీ క్లబ్ సెక్రెటరీ జి. ఎల్లరాజు, శ్రీకాంత్,డి. నరసింహారావు, రవీందర్, రాజయ్య సుధాకర్,పర్వతగిరి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ విలీనం దుర్మార్గం

- బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఇష్టారాజ్యంగా కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దుయ్యబట్టారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడం దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ నియోజక వర్గం తన అస్తిత్వాన్ని కోల్పోతుందని పేర్కొన్నారు. రాజకీయ పరంగా, అబివృద్ధి పరంగా నష్టపోతుందని అన్నారు. నియోజక వర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపవద్దని పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన ప్రభుత్వం మొండిగా వ్యవహరించిందని ఆరోపించారు. ఎవరికోసం చేస్తున్నది స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# జగ్గారెడ్డి, ఎంపీ అరవింద్‌పై కేసులు నమోదు చేయాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున బీఆర్ఎస్ కార్యకర్తలపై, పోలీసు అధికారులపై అనుచితంగా, అసభ్యకరంగా దుర్భాషలాడిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసి( ఝుంవం) అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సైఫాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు డీజీపీకి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్, మిగతాచోట్ల దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని, వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అబ్బాస్, మాజీద్ అనే ఇద్దరు రౌడీషీటర్లను వెంట బెట్టుకుని మిర్యాలగూడలో పోలింగ్ కేంద్రం వద్ద సీఐ శివకుమార్ యాదవ్‌ను ఘోరంగా అవమాన పరిచాడని, రాష్ట్రపతి అవార్డు గ్రహిత అయిన సీఐపై నానా దుర్భాషలాడరని ఆరోపించారు.

# పాతబస్తీలో రౌడీ గ్యాంగ్ హల్‌చల్

- వ్యాపారిపై తల్వార్‌తో దాడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** హైదరాబాద్ పాతబస్తీలో రౌడీషీటర్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. తాజాగా కాలాపత్తర్ ప్రాంతంలో రౌడీషీటర్ అసద్, అతని గ్యాంగ్ చేసిన దాడి స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. చట్టాన్ని, పోలీసులను ఏమాత్రం లెక్కచేయకుండా వారు జరిపిన ఈ దాడి దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా ఆస్పత్రి వద్ద ఈ దారుణం చోటుచేసుకుంది. రౌడీషీటర్ అసద్ తన అనుచరులతో కలిసి ఒక షాప్ యజమానిపై కత్తితో దాడికి తెగబడ్డాడు. షాప్ యజమాని తన మోటార్ సైకిల్‌పై కూర్చుని ఉండగా, అసద్ గ్యాంగ్ ఆకస్మికంగా తల్వార్లతో విరుచుకుపడింది. దాడి చేసిన అనంతరం, వారు షాపులోని ఫ్రిడ్జ్‌ను ధ్వంసం చేశారు. అంతేకాకుండా షాప్ అద్దాలను కూడా పగలగొట్టి హంగామా సృష్టించారు. ఈ ఘటనతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. అయితే, ఈ రౌడీషీటర్ పాత నేరస్తుడని పోలీసులు చెబుతున్నారు. రౌడీషీటర్ అసద్ ఆగడాలపై అప్పటి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గతంలోనే పీడీ యాక్ట్ నమోదు చేశారు. అసద్ నేర ప్రవృత్తిని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు, అతనిపై రాష్ట్ర బహిష్కరణ విధించారు. రాష్ట్ర బహిష్కరణ ఉత్తర్వులు ఉన్నప్పటికీ అసద్ పాతబస్తీలో ఎలా తిరుగుతున్నాడు..?, ఈ దాడికి గల కారణాలేమిటి..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి, నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రౌడీషీటర్ల వరుస దాడులతో పాతబస్తీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పవిత్ర రంజాన్ పండుగ జీఓ10కు మద్దతు

- సమగ్ర అమలుకు ఆర్‌పీవీ విజ్ఞప్తి



**ఖమ్మం, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మైనారిటీల సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ. నెం.10 ప్రకారం పవిత్ర రంజాన్-2026 సందర్భంగా ఇఫ్తార్/డిన్నర్ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్వాగతించారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల ప్రభుత్వా నికి ఉన్న ప్రేమ ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో జిల్లా హెడ్‌క్వార్టర్ల తో సమానంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేందుకు నిధులు ఇచ్చేలా మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని నియోజకవర్గాల్లో మండలాల సంఖ్యకు తగ్గట్టు కేటాయింపులు జరగకపోవడం వల్ల అసమానత భావన కలగవచ్చని, రాస్తాములోని 33 జిల్లాలు, 612 మండలాల్లో ఎక్కడా వ్యత్యాసం లేకుండా సమగ్ర అమలు జరగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మసీదుకు కనీసం రూ.50 వేల ఇఫ్తార్ నిర్వహణ నిధులు, అలాగే రూ.1 లక్ష రూపాయలు మస్జీద్ మరమ్మతుల కొరకు నిధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి మస్జీద్ కు నిధులు అందించి సమదృష్టితో చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మసీదులు, ఈద్గా స్థలాల వద్ద పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. అదనంగా, మౌజన్లు, ఇమామ్‌ల గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేసి, పవిత్ర రంజాన్ పర్వదినాలు శాంతి, సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ సాదిక్ అలీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనలను సానుకూలంగా పరిగణించి తగు నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బురదగుంటలో పడ్డ బైకర్..

- 12 గంటల తర్వాత గుర్తింపు..
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

**కాన్పూర్ (జనంసాక్షి) :** నోయిడాలో రోడ్డుపై తవ్విన గుంటలో పడి ఒక వ్యక్తి మరణించిన ఘటన మరువకముందే యూపీలోని కాన్పూర్ సమీపంలో మరో ఘటన జరిగింది. రోడ్డు మీద ఉన్న బురదగుంటలో పడి ఒక బైకర్ ప్రాణాలు కోల్పోయాడు. అయితే, అతడు ఆ గుంటలో పడి 12 గంటలు బతికే ఉన్నాడు. ఆ తర్వాత ఆస్పత్రికి తీసుకెళ్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. కాన్పూర్ రూరల్ ప్రాంతం, భవానిపూర్ గ్రామానికి చెందిన ధీరేంద్ర కుమార్ (25) వెల్డర్‌గా పని చేస్తున్నాడు. పని ముగించుకుని మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఇంటికి తిరిగి బైకుపై వెళ్తుండగా, రూరా-శివాలి రోడ్డులోని ఒక బురద గుంటలో పడిపోయాడు. ఈ మార్గంలో అప్పటికే చీకటి పడటం, స్ట్రీట్ లైట్లు లేకపోవడం కారణంగా అతడి బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న బురదగుంటలో పడిపోయాడు. ఆ గుంట చాలా లోతుగా ఉంది. బైకుతోపడి పోవడం వల్ల బురదలోంచి పైకి రావడానికి ప్రయత్నించిన కొద్దీ ఇంకా లోపలికి కూరుకుపోయాడు. ఈ మార్గంలో ఎక్కువ మంది రాత్రి పూట ప్రయాణించకపోవడం, ధీరేంద్ర కుమార్ అరుపులు ఎవరికీ వినిపించకపోవడం వల్ల అతడిని ఎవరూ గుర్తించలేకపోయారు. మరోవైపు అతడి కుటుంబ సభ్యులు అతడి కోసం రాత్రంతా వెతుకుతూనే ఉన్నారు. చివరకు ఉదయం ఆరు గంటల సమయంలో స్థానికులు బైక్ ఆధారంగా అతడిని గుర్తించారు.

# కాన్పూర్‌లో పాదచారులపైకి లంబోర్గిని కారు

ఘటనలో వ్యాపారవేత్త కుమారుడి అరెస్ట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పాదచారుల పైకి లంబోర్గిని కారు దూసుకెళ్లిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన ప్రముఖ పొగాకు వ్యాపారి కేకే మిశ్రా కుమారుడు శివంను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ అరెస్టు చోటుచేసుకుంది. కాన్పూర్‌లోని వీఐపీ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లంబోర్గిని కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న పాదచారులు, వాహనాల పైకి అది దూసుకెళ్లింది. దీనికి ముందు ఈ లగ్జరీ కారు ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అతడిని అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. బుధవారం ఈ కేసులో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన లంబోర్గిని కారును నడిపింది శివం కాదు.. తానే అంటూ మోహన్ అనే వ్యక్తి కాన్పూర్ కోర్టులో లొంగిపోవడానికి వచ్చాడు. ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు శివం మూర్ఛపోయాడని.. అతడిని ఒక చేత్తో పట్టుకొని కారు నడిపానని వెల్లడించారు. ఈ క్రమంలో కారు ఓ ఆటోని ఢీకొట్టిందని, ఆ తర్వాత డివైడర్‌ను ఢీకొట్టి ఆగిపోయిందని వెల్లడించాడు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో లాకింగ్ సిస్టమ్ వల్ల తాను బయటకు రాలేకపోయానని, శివంను డ్రైవర్ సీటులోకి మార్చి.. తాను మరో సీటులోకి వెళ్లినట్లు వివరించాడు. అయితే, ప్రమాద సమయంలో కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసులు నిర్ధరించారు. ఘటన అనంతరం అతడిని డ్రైవర్ సీటు నుంచి బయటకు తీసిన వీడియోలు కూడా వెలువడ్డాయి. పోలీసుల వాదనలను గమనించిన న్యాయస్థానం మోహన్ లొంగిపోవడాన్ని నిరాకరించింది. దీనిపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని పోలీసులను కోరింది. ఘటనా సమయంలో కారు నడుపుతున్నది తానేనని, మిశ్రా కాదని ఒక వ్యక్తి స్థానిక కోర్టుకు వెళ్లి బుధవారం లొంగిపోయారు. అయితే మిశ్రా వాహనం నడిపాడని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. కోర్టు ఎదుట లొంగిపోయేందుకు ఆయన పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. గురువారం ఉదయం పోలీసులు అతనిని అరెస్ట్ చేశారని, కోర్టు ఎదుట హాజరుపరుస్తారని పోలీస్ కమిషనర్ రఘుబీర్‌లాల్ తెలిపారు. మిశ్రాను ఢిల్లీలోని ఒక ఆస్పత్రి నుండి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18ఏళ్ల ఈ రిక్షా డ్రైవర్ మహ్మద్ తాఫీక్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.

# రైతుకు భరోసానివ్వని - వ్యవసాయ రంగం దుస్థితి!

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించే వ్యవసాయ రంగ ప్రాధాన్యం క్రమంగా తగ్గిపోతున్నదన్న ఆందోళన 2025-26 కేంద్ర బడ్జెట్ పరిశీలనలో మరింత స్పష్టంగా బయటపడుతోంది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేరు చాలా ఏళ్ల క్రితమే "వ్యవసాయం, రైతాంగ సంక్షేమ మంత్రిత్వ శాఖ"గా మార్చారు. పేరులో సంక్షేమం చేరినప్పటికీ ఆ సంక్షేమం క్షేత్ర స్థాయిలో రైతుకు ఎంత మేరకు అందుతోందన్న ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు.

బడ్జెట్ కు ముందురోజు విడుదలైన 2024-25 ఆర్థిక సర్వే దేశ ఆర్థిక పరిస్థితిని ఒకవైపు చూపిస్తూ వ్యవసాయ రంగ వాస్తవ దుస్థితిని మరోవైపు తేటతెల్లం చేసింది. 2025-26లో దేశ జీడీపీ వృద్ధిరేటు సుమారు 7.4 శాతం ఉంటుందని అంచనా వేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగ వృద్ధిరేటు 2023-24లో 4.8 శాతం నుంచి 2024-25లో 3.1 శాతానికి తగ్గుతుందని పేర్కొన్నారు. సాధారణంగా ఏ రంగంలో వృద్ధి మందగిస్తే దానిని ప్రోత్సహించే విధంగా అదనపు చర్యలు అవసరం అవుతాయి. కానీ తాజా బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు ఆ దిశగా లేవన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రంగానికి అనుబంధ రంగాలతో కలిపి మొత్తం రూ.1.62 లక్షల కోట్లు కేటాయించారు. ఇది 2024-25 సవరించిన అంచనాలతో పోలిస్తే కేవలం 5.3 శాతం పెరుగుదల మాత్రమే. ద్రవ్యోల్బణం సగటున 5 శాతం స్థాయిలో ఉన్న నేపథ్యంలో ఈ పెరుగుదల వాస్తవంగా చూస్తే నామమాత్రమేనని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రైతుకు అందే వాస్తవ ప్రయోజనం గణనీయంగా తగ్గిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. పైకి చూసినప్పుడు వ్యవసాయ రంగ ముఖచిత్రం బాగానే కనిపిస్తుంది. 2024-25లో దేశం మొత్తం 35.7 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించింది. ఈ పరిమాణం సుమారు 145 కోట్ల జనాభాకు సరిపోవడమే కాకుండా ఎగుమతులకు కూడా అవకాశం కల్పిస్తోంది. పాడి రంగం, పండ్ల ఉత్పత్తి, కూరగాయల సాగు, మత్స్య సంపద వంటి ఉపరంగాల నుంచి వచ్చే స్థూల ఆదాయం గణాంకాల్లో సంతృప్తికరంగా కనిపిస్తోంది. అయితే ఈ గణాంకాల వెనుక దాగి ఉన్న వాస్తవ సమస్యలు రైతు జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.



ఆర్థిక సర్వే ప్రకారం తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, సోయాబీన్, మొక్కజొన్న వంటి కీలక పంటల ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. అంతర్జాతీయ స్థాయితో పోల్చితే ఈ పంటల దిగుబడుల్లో భారత్ ఇంకా అట్టడుగు స్థానాల్లోనే ఉంది. ఫలితంగా రైతుకు గిట్టుబాటు ధర రావడం కష్టమవుతోంది. గత 5 సంవత్సరాల్లో ఇన్పుట్ వ్యయం సుమారు 25 శాతం నుంచి 30 శాతం వరకు పెరిగింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీ ఖర్చులు అన్నీ రైతు భుజాలపై భారంగా మారాయి. దీనికి తోడు వాతావరణ మార్పుల ప్రభావం, అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు, చీడపీడల దాడులు రైతు సాగును అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి.

బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి "వ్యవసాయ ఉత్పాదకత పెంపు మన కర్తవ్యం" అని పేర్కొన్నారు. కానీ అదే సమయంలో వ్యవసాయ పరిశోధన, విద్యకు కేటాయింపులు తగ్గించడం తీవ్రమైన విరుద్ధతగా మారింది. 2024-25లో వ్యవసాయ పరిశోధనకు రూ.10,281 కోట్లు కేటాయించగా 2025-26లో వాటిని రూ.9,967 కోట్లకు తగ్గించారు. అనేక అభివృద్ధి చెందిన దేశాలు తమ వ్యవసాయ బడ్జెట్ లో కనీసం 2 శాతం నుంచి 3 శాతం వరకు పరిశోధనపై ఖర్చు చేస్తున్నాయి. భారత్ లో మాత్రం ఇది కేవలం 0.5 శాతానికే పరిమితం అవుతోంది. శాస్త్రవేత్తలు నిరూపించినట్టు పరిశోధనపై పెట్టుబడి రైతుకు అదనపు ఆదాయం తెచ్చిపెడుతుందని తెలిసినా విధాన నిర్ణయకర్తలు ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పశుసంవర్ధక రంగం, పాడి రంగం, మత్స్య పరిశ్రమలకు ఈ బడ్జెట్ లో సుమారు 27 శాతం అదనపు నిధులు కేటాయించారు. ఇదొక్కటే కొంత సానుకూలంగా కనిపించే అంశం. ఈ రంగాల నుంచి వచ్చే ఆదాయం ఆకర్షణీయంగా ఉండటం వల్ల కొన్ని రాష్ట్రాలు ఈ ఆదాయాన్ని వ్యవసాయ రంగంలో కలిపి చూపిస్తూ తమ వ్యవసాయ వృద్ధిరేటును 10 శాతం నుంచి 15 శాతం వరకు ఉన్నట్టు ప్రకటిస్తున్నాయి. ఇది గణాంకాల మాయాజాలమే తప్ప రైతు జీవన ప్రమాణాలను నిజంగా మెరుగుపరచడం కాదు.

రైతాంగానికి మరో పెద్ద సవాలుగా దిగుమతుల బెడద పెరుగుతోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల విధానం కీలకంగా మారింది. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ సుంకాలు విధించకపోవచ్చన్న ప్రకటనలు దేశీయ రైతులకు పిడుగులాంటి వార్తగా మారాయి. ఆయిల్ పామ్, నూనె గింజల దిగుమతులపై సుంకం పెంచాలని తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాలు కేంద్రాన్ని కోరుతున్నాయి. కానీ బడ్జెట్ లో అలాంటి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేదు. దిగుమతులపై నియంత్రణ లేకపోతే దేశీయ రైతులు కొన్ని పంటల సాగును శాశ్వతంగా వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్న భయం పెరుగుతోంది.

తెలంగాణలో ఏర్పాటు చేస్తామని ప్రకటించిన పసుపు బోర్డుకు 2025-26 బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించలేదు. లక్షలాది మంది పసుపు రైతులు ఆశగా ఎదురు చూస్తున్న డెడికేటెడ్ ఫండ్స్ పై స్పష్టత లేదు. కొబ్బరి బోర్డు ఏర్పాటు హామీ కూడా అమలుకి నోచుకోలేదు. ఎరువుల సబ్సిడీ మొత్తాన్ని 2024-25లో రూ.1.80 లక్షల కోట్ల నుంచి 2025-26లో రూ.1.70 లక్షల కోట్లకు తగ్గించారు. దీని ప్రభావం నేరుగా రైతుపై పడే ప్రమాదం ఉంది.

వరి సాగు చేస్తున్న రైతులను కొబ్బరి, జీడి, చందనం వంటి పంటల వైపు మళ్లమని చెప్పడం విధానపరంగా వినడానికి బాగానే ఉంటుంది. కానీ పంట మార్పిడికి అవసరమైన అవగాహన, మార్కెట్ భరోసా, కనీస ఆదాయ హామీ లేకుండా రైతు ముందుకు రావడం కష్టం. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు ఈ మార్పులో ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆర్థిక సర్వేనే హెచ్చరిస్తోంది.

రైతు సంఘాలు చాలా కాలంగా అన్ని పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. కానీ 2025-26 బడ్జెట్ లో ఈ అంశంపై ఎలాంటి స్పష్టమైన ప్రకటన లేదు. ధరల స్థిరీకరణ, మార్కెట్ సంస్కరణలపై కూడా దిశానిర్దేశం కొరవడింది. వ్యవసాయ పనిముట్లపై ఇంకా అధిక శాతం జీఎస్టీ కొనసాగుతోంది. కాఫీ గింజల ప్రాసెసింగ్ పరికరాలపై కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు కోరిన ఉత్పత్తిదారుల విజ్ఞప్తులను కూడా పట్టించుకోలేదు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని గత 2 నుంచి 3 సంవత్సరాలుగా ప్రకటిస్తున్నా దాన్ని అమలు చేస్తున్న రైతులకు తగిన ఆర్థిక ప్రోత్సాహకాలు అందడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత "భారత్ విస్తార్" పథకం ద్వారా రైతులకు వారి భాషలో సలహాలు అందించాలన్న ఆలోచన ప్రశంసనీయం. అయినా అది ఫలప్రదం కావాలంటే ముందుగా మౌలిక మార్పులు, స్పష్టమైన కార్యాచరణ, దీర్ఘకాలిక పెట్టుబడులు అవసరం.

మొత్తంగా 2025-26 కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో భరోసా ఇవ్వలేకపోయిందన్న అభిప్రాయం బలపడుతోంది. గణాంకాల్లో కనిపించే ఉత్పత్తి పెరుగుదల రైతు జీవితంలో ప్రతిబింబించకపోతే ఆ అభివృద్ధి అర్థహీనమే అవుతుంది. రైతు ఆదాయం పెరగకుండా, మార్కెట్ భద్రత కల్పించకుండా, పరిశోధనకు ప్రాధాన్యం ఇవ్వకుండా నిజమైన సంక్షేమం సాధ్యం కాదన్న సత్యాన్ని విధాన నిర్ణయకర్తలు ఎంత త్వరగా గ్రహిస్తే అంత త్వరగా రైతుకు భవిష్యత్తుపై నమ్మకం తిరిగి వస్తుంది.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

# నేను ఎవరు? నా కోరికలు ఎవరివి?



మన జీవితంలో అత్యంత కఠినమైన ప్రశ్న 'నేను ఎవరు?'. ఈ ప్రశ్నను చాలా మంది తమతో ఒక్కసారి కూడా అడగరు. బిజీగా బ్రతుకుతారు, పరుగెత్తుతారు, సంపాదిస్తారు, పేరు ప్రతిష్ఠల కోసం విలవిల్లాడుతారు. కానీ ఈ శరీరంలోపల ఉన్న 'నేను' అనే వ్యక్తిని తెలుసుకోవడానికి ఎన్నడూ ఆగరు.

సమాజం మనకు ఒక అబద్ధాన్ని నేర్పిస్తుంది: 'ఎక్కువ సంపాదిస్తే, ఎక్కువ కలిగి ఉంటేనే మీ విలువ ఉంటుంది' అని. ఈ అబద్ధం మన ఎదుగుదలను ఆపేస్తుంది. మన లక్ష్యాలు మనవి కాకపోతే, చేరుకున్న గమ్యం మనసును సంతృప్తి పరచదు. ఇతరుల ప్రశంసల కోసం బ్రతికితే ఆ జీవితం ఎన్నడూ నిండదు.

చిన్నప్పుడు 'డాక్టర్ అవ్వాలి, ఇంజినీర్ అవ్వాలి' అని చెప్పింది మనమేనా? కాదు. ఇతరులు మనపై పెట్టిన ఆశలు. పెరిగే కొద్దీ మన కోరికలు మారాయి, కానీ అవి నిజంగా మన అంతరంగం నుంచి పుట్టినవేనా? లేక బయటి ప్రపంచం మనలోని నిశ్శబ్దాన్ని శబ్దాలతో నింపేసిందా? పెద్దల మాటలు, గురువుల విలువలు, పుస్తకాల నీతి, సినిమాల హీరోలు, సోషల్ మీడియా లైఫ్‌స్టైల్ ఇవన్నీ మన కోరికలను తీర్చిదిద్దాయి. మనం కోరుకునే ఉద్యోగం, ఇల్లు, కారు, జీవనశైలి నిజంగా మనవేనా? లేక సమాజం రుద్దిన కలలేనా?పిల్లలుగా తల్లిదండ్రుల కోరికలు, పెద్దలైన తర్వాత భార్యాభర్తలు, బంధువులు, స్నేహితులు -- అందరి కోరికలకు మనమే బాధ్యులమైపోతాం. చివరికి మన కోరికలను అడిగితే మాటలు రావు. చాలా కాలం మనకోసం ఆలోచించడం మరిచిపోయాము.

ఒక దశలో మనం లేచి చూస్తాం -- మన కోరికలకూ, మన జీవితానికీ సంబంధమే లేదు. బయటి స్వరం పెద్దది, కేకలు వేస్తుంది. కానీ అంతరంగం నిశ్శబ్దంగా, స్వచ్ఛంగా మాట్లాడుతుంది. ఆ స్వరం వినాలంటే కాసేపు ఆగాలి. మనకు కావాల్సింది ఖరీదైన వస్తువులు కాదు, మనసుకు దగ్గరైన సంతోషం. పేరు కాదు, ప్రశాంతత. గుర్తింపు కాదు, స్వేచ్ఛ. "ఈ కోరిక నిజంగా నాదేనా?" అని అడిగితే భ్రమలు పగులుతాయి.మనలోని నిజమైన 'నేను' విజయమా? జీతమా? డిగ్రీనా? కుటుంబ పేరా? ఇవేవీ కాదు. అవి కంటే లోతైనవాడ్ని. ఆ 'నేను'ను కనుగొంటే జీవితం మొదటిసారి మనదిగా అనిపిస్తుంది. అంతరంగ అన్వేషణతోనే అసలైన అర్థం మొదలవుతుంది.

**డా. సూర్యదేవర రామకృష్ణ, 9490754169**

### అమెరికా వైఖరి ప్రపంచ శాంతి,
# సుస్థిరతకు ముప్పు కానుందా?



డోనాల్డ్ ట్రంప్ రెండో సారి అధ్యక్షుడుగా అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ ఒప్పందాలను తిరస్కరిస్తూ, ఐక్యరాజ్య సమితి లోని అనేక సంస్థల నుండి క్రమంగా వైదొలగే దిశగా కదులుతోంది. మార్చి 4న జరిగిన ఐక్యరాజ్యసమితి సమావేశంలో, 'అంతర్జాతీయ శాంతియుత సహజీవన దినం' తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకించింది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను నిరాకరిస్తున్నట్లు అమెరికా ప్రతినిధి స్పష్టం చేయడం గమనార్హం. ప్రపంచదేశాల మధ్య సమగ్ర అభివృద్ధిని నిరోధించే ఈ వైఖరి అమెరికా ఏకపక్ష విధానానికి సంకేతంగా మారింది.

అమెరికా వ్యతిరేకించినప్పటికీ, ఈ తీర్మానం 162 దేశాల మద్దతుతో ఆమోదం పొందింది. కానీ, మరుసటి రోజున 'అంతర్జాతీయ ఆశాదినం', 'అంతర్జాతీయ న్యాయ సంక్షేమ దినం' లాంటి తీర్మానాలకు కూడా అమెరికా వ్యతిరేకంగా నిలవడం అసలు సమస్యగా మారుతుంది. 'అందరికీ విద్యాహక్కు' తీర్మానానికి అంగీకరించకుండా ఉన్న ఏకైక దేశం అమెరికానే. ట్రంప్ పాలనలో కొనసాగుతున్న 'డీఈఐ- వైవిధ్యం, సమానత్వం, సమగ్రత' వ్యతిరేక విధానాల ప్రభావం అంతర్జాతీయ స్థాయిలోనూ స్పష్టంగా కనిపిస్తోంది.

**ఐక్యరాజ్య సమితి నుంచి అమెరికా వైదొలగితే ప్రపంచ మనుగడ,శాంతి, అభివృద్ధి ఏలా ?**

ట్రంప్ ఇప్పటికే ప్రపంచ దేశాలకు,సర్వ మానవాళికి మేలు చేసే ఆరోగ్య సంస్థ (డబ్లు.హెచ్.ఓ.), పారిస్ వాతావరణ ఒప్పందం, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యూ.ఎన్.హెచ్.ఆర్.సీ.) లాంటి అనేక అంతర్జాతీయ ఒప్పందాల నుంచి అమెరికాను తప్పించాడు. ఇప్పుడు ఐక్యరాజ్యసమితి మొత్తంగా వదిలిపెట్టే అవకాశమూ లేకపోలేదు.ఇది ప్రపంచ దేశాలను ఆందోళనలో పడవేసింది.ఇప్పటి వరకు అమెరికా ఒక అగ్ర రాజ్యంగా యూ.ఎన్.ఓ. లోని అనేక విభాగాలకు ఆర్థికంగా విరాళాలు అందించి అందుకొంది. ట్రంప్ ఆ నిధులకు కోతపెట్టే అవకాశం ఉంది.

**అమెరికా నిర్ణయం అంతర్జాతీయ పరిణామాలపై ప్రభావం:**

2022లో అమెరికా ఐక్యరాజ్యసమితికి 18.1 బిలియన్ డాలర్లు అందించింది, ఇది మొత్తం నిధుల్లో 20 శాతానికి సమానం. అయితే, (యూఎస్ ఏఐడీ ) మూసివేతతో అనేక ఐక్యరాజ్యసమితి సహాయ కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఐక్యరాజ్యసమితికి ఇది మరింత తీవ్రమైన దెబ్బ.

అయితే, ట్రంప్ చర్యలు అనూహ్యంగా కొత్త అంతర్జాతీయ సహకారాలకు దారితీసే అవకాశం ఉంది. అతని విధానాలకు వ్యతిరేకంగా అనేక దేశాలు మరికొన్ని కూటములుగా ఏర్పడే అవకాశం ఉంది. వాతావరణ మార్పులు, అభివృద్ధి ఫైనాన్సింగ్, పన్ను విధానం వంటి అంశాల్లో అమెరికా లేకున్నా, ఇతర దేశాలు ముందుకు సాగడం విశేషం.

**ఐక్యరాజ్య సమితి భవిష్యత్తు ఏమి కానుందో ?**

అమెరికా, ఐక్యరాజ్యసమితి బహుళపాక్షిక విధానాలను ధ్వంసం చేయాలని చూస్తున్నా, అవి గతంలో ఎక్కువగా అమెరికా వంటి శక్తివంతమైన దేశాలకే ప్రయోజనం కలిగించాయి. ఇప్పుడు ఏర్పడిన అనిశ్చితి బహుళ పాక్షిక సహకారానికి కొత్త మార్గాలను సూచించే అవకాశముంది. ట్రంప్ తన విధానాలతో ప్రపంచంపై ఏకపక్ష ఆధిపత్యాన్ని మోపాలని చూస్తున్నా, ఇది దీర్ఘకాలికంగా అమెరికాకే నష్టం చేసే పరిస్థితిని ఏర్పరచవచ్చు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

### ఆంగ్లం ఆధునికతకు
# నిదర్శనమా? ఆధిపత్యానికా?



మన ఆలోచనలను, భావాలను ఒకరితో ఒకరు పంచుకోవడానికి భాష చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి. చాలా దేశాలకు ఒక జాతీయ భాష కూడా ఉంది. అయినా ప్రపంచీకరణ నేపథ్యం లో ఆంగ్ల భాష డిమాండ్ పెరుగుతూ ఉంది. ఇదీ ప్రపంచంలో ఉమ్మడి దేశాల భాషగా, అంతర్జాతీయ భాషగా చలామని అవుతుంది. దేశాల మధ్య అంతరాన్ని తగ్గించి, అందరికీ విస్తృత అవకాశాలను ఆంగ్ల భాష అందిస్తుం ది. భారతదేశంలో బహుళ ప్రాంతీయ భాషలు ఉన్నాయి. కానీ ప్రొఫెషనల్ లాంగ్వేజ్‌గా ఇంగ్లీష్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచ దేశాలు కమ్యూనికేషన్ ప్రధాన వనరుగా ఆంగ్ల భాషను స్వీకరించడం వలన ప్రయాణం, పర్యాటకం, విద్య, వ్యాపారం, వినోదం, సైన్స్, టెక్నాలజీ మొదలైన వాటిలో అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడ్డాయి. ఆంగ్లం వ్యక్తుల భౌగోళిక సరిహద్దులను అధిగమించి, ప్రపంచ పరిధిని విస్తరించింది. మొదట ఇంగ్లాండ్ జాతీయ భాషగా ఇంగ్లీషు ఉండేది. తరువాత, బ్రిటిష్ సామ్రాజ్య వాదం మరియు వలసరాజ్యాల ఫలితంగా, ఈ భాష అనేక దేశాలకు పరిచయమైంది. ఇది భారతదేశం, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా మొదలైన వారి కాలనీలలో ప్రాథమిక మరియు ద్వితీయ భాషగా మారింది. బ్రిటిష్ వారి పరిపాలన అంతరించినప్పటికీ... వారి భాష ఇప్పటికీ దాదాపు సగానికి పైగా ప్రపంచాన్ని శాసిస్తుంది. అమెరికాలో నిర్వహించే స్పెల్ బీ పోటీల్లో కూడా తెలుగువారు విజేతలుగా నిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా నేడు ఆంగ్లం పై, ఆంగ్ల విద్యపై విమర్శలు గుప్పుమంటున్నాయి. బానిసత్వానికి నిదర్శనంగా ఆంగ్లాన్ని చెబుతున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రం గతేడాది ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ని ఫిబ్రవరి 13న జరుపుతున్నారు. లార్డ్ మెకాలే ప్రారంభించిన ఆంగ్ల విద్యను అభ్యసించిన శ్రీమతి సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే జరుగుతుంది. ఆంగ్లంతో అపారమైన జ్ఞానాన్ని పొందిన ఆమె గొప్ప నాయకురాలుగా రాణిస్తే... దేశంలో దీనికి విరుద్ధంగా మెకాలే వలసవాద విద్యను తిరస్కరించాలని చర్చ జరుగుతుంది. 1835లో లార్డ్ థామస్ బాబింగ్టన్ మెకాలే ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్యా విధానం భారత చరిత్రలో ఒక మలుపు. ఇటీవల ఈ విధానంపై విమర్శలు వస్తున్నప్పటికీ...మెకాలే ప్రవేశపెట్టిన 200 ఏళ్ల ఆంగ్ల విద్య భారతదేశానికి కేవలం భాషను మాత్రమే ఇవ్వలేదు. అది ఆధునికతకు తలుపులు తెరిచింది. ఇప్పటికీ ఆంగ్ల భాష ద్వారానే భారతదేశం అంతర్జాతీయ వేదికపై నిలబెట్టింది. వాణిజ్యం, సాంకేతికత, ఐటీ, వైద్య రంగాల్లో భారతీయులు ప్రపంచస్థాయిలో రాణించడానికి ఆంగ్ల భాష ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. నేటి గ్లోబల్ యుగంలో భారత యువతకు ఇది పోటీ శక్తిని అందించింది.ఆంగ్ల విద్య భారతదేశానికి కేవలం ఒక భాషను మాత్రమే అందించలేదు; అది ఒక ఆలోచనా విధానాన్ని, శాస్త్రీయ దృష్టిని, విమర్శనాత్మక బుద్ధిని పరిచయం చేసింది. శతాబ్దాలుగా వర్గ వివక్షలతో, కుల మత బేధాలతో, లింగ అసమానతలతో నలిగిపోయిన సమాజంలో ఆంగ్ల విద్య ఒక కొత్త ద్వారం తెరిచింది. అగ్రవర్ణాలకు మాత్రమే పరిమితమైన జ్ఞానం గోడలు చెదరగొట్టి, పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు విద్య ద్వారా శక్తివంతులయ్యారు. విద్యే సమానత్వానికి మార్గమని నిరూపించింది. మహిళల విద్యలో ఆంగ్ల భాష పాత్ర అపారమైంది. సరోజినీ నాయుడు వంటి మహనీయులు ఆంగ్ల భాషను ఆయుధంగా మలచుకుని భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి నిచ్చారు. "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధి చెందిన ఆమె ఆంగ్లంలో రచనలు చేసి ప్రపంచాన్ని భారత స్వరంతో మేల్కొలిపారు. ఆమె జయంతి రోజున స్టేట్ ఇంగ్లీష్ డేగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం సాంప్రదాయానికి, ఆధునికతకు మధ్య సేతగా నిలుస్తుంది.పాఠశాలల్లో ఇంగ్లీష్ ఒక ప్రధాన బోధనా మాధ్యమంగా మారింది. సగటు తల్లిదండ్రులు సైతం ఇంగ్లీష్ మీడియంలో తన పిల్లలు చదివిస్తున్నారు. ఎందుకంటే ఇంగ్లీషులో చదివిన విద్యార్థులకు అవకాశాలు అధికంగా ఉండడమే దీనికి కారణం. ఆర్థికంగా మెరుగ్గా ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నప్పటి నుండే కాన్వెంట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఆంగ్ల బోధన కోసం పట్టణాల్లోకి వెళ్తున్నారు.హోపేద, మధ్యతరగతి పిల్లలను ఉద్దేశించి ప్రభుత్వాలు సైతం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక దశ నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాయి. ఈ క్రమంలో మెకాలే విద్యపై విమర్శలు అంటే మన ఆధునికత వైపు వెళ్తున్నామా? ఆదిమ కాలానికి వెళ్తున్నామా? అని ఆలోచించుకోవాల్సిన సందర్భం ఇది.



**సంపతి రమేష్ మహారాజ్**
సామాజిక విశ్లేషకులు
7988579428

## మనిషి మనస్సు దారి తప్పిపోయే

మనిషి మనసు దారి తప్పి పోయే
ఈ విశాల దేశంలో
అంతా అందుత్వంతో
అంధకారంలో దారి తప్పే మనిషి
పొత్తిళ్లలో బిడ్డకు
ఆరాధ్య దేవత అమ్మ స్పర్శ దూరం
చెత్త కుప్పల కౌగిలి స్పర్శ చూపే
తీగ తెగిన వీణలా చేసే కామాంధులు
ధన దాహంతో నీచ పనులకు నిగ్గదేలి
మానవ మృగాలు వేటాడిన
లేడి కూనలు బలి
భవిష్యత్ కానరాక శీలం
వీధుల పాలయే
ఉగ్గుపాల గిన్నెలో ఉన్నతి
ముద్దలు తినిపించిన
వ్రేలు పట్టి ప్రగతి బాట నడిపించిన
ప్రేగు బంధమై నిలిచిన
మాత పితృ దేవతలకు
ఆస్తుల మోజుతో అస్థిరులను జేసీ ఆశ్రమ
మార్గం నడిపే
ఆకలి చేత పట్టుకుని అలమటించే దేహాలకు
భావి జీవితం కై ఎదురు చూసే కళ్ళకు
ధైర్యం నింపే గుండెలే లేక
ఆశలను ఆడియాశలతో
నిమజ్జనం జేసే మనిషి
పచ్చని పరికిణిలు వేసు కోవాల్సిన ప్రకృతి
మనిషి విధ్వంసం గావించి
కాలుష్యాన్ని ఆహ్వానించే
పక్షుల వన్య ప్రాణులను అనాథలను జేసే
దేశానికి వెన్నెముక, నిత్య కృషి వలుడు
ఎండనక వాననక దుక్కిదున్ని కష్టించి
పండించిన పంటకు దళారీ చీడ పురుగుపట్టి
బలియయ్యే
ప్రభుత్వ హామీలు ఆత్మహత్య గావించే
ఈ దేశ వ్యవస్థలో మనిషిని
మనిషిగా బతుక నివ్వక
మనిషి దారి తప్పి మానవత్వాన్ని మరచి
పోయాడు...

**తుమ్మా రాజా**
కోదాడ, 8099918883

# ప్రశ్నించేబాల్యమే-సృజనాత్మక భవిష్యత్తు

ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక వినూత్న ఆలోచనాపరుడు ఉంటాడు. చిన్న పిల్లలను గమనిస్తే అది స్పష్టంగా కనిపిస్తుంది.వారు అడిగే ప్రశ్నలు, వారు చూసే కోణాలు మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. కానీ ఓపికలేకో, సమాధానం తెలియకో, పెద్దలు విసుక్కోవడం ప్రారంభించిన క్షణం నుంచే ఆ చిన్న మనసుల్లో ప్రశ్నల తలుపులు మెల్లగా మూసుకుపోతాయి.ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పటికైనా ఆలస్యం కాలేదు. మనలోని వినూత్న ఆలోచనా పరుడిని మేల్కొలపాలి. అదే సమయంలో, నేటి డిజిటల్ ప్రపంచం పిల్లల ఆలోచనా శక్తిపై చూపుతున్న ప్రభావాన్ని లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**బాల్య మేధస్సు-డిజిటల్ ప్రపంచం**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మన జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగు తున్నాయి. నేడు పిల్లలకు ఫోన్, ట్యాబ్, టీవీ, గేమింగ్ పరికరాలే ప్రపంచమైపోతున్నాయి.శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్న దేమిటంటే---ఐదేళ్లలోపు పిల్లలకు కథలు చెప్పడం, పాటలు వినిపించడం, వారితో మాట్లాడడం వంటివి చేస్తే మెదడులోని నాడీ కణాల మధ్య అనుసంధానాలు బలపడతాయి. దీనివల్ల భాషా నైపుణ్యాలు, జ్ఞాపకశక్తి, అభిజ్ఞా సామర్థ్యాలు మెరుగుపడతాయి. కానీ అదే సమయంలో అధిక స్క్రీన్ టైమ్ పిల్లల్లో ఏకాగ్రత లోపం, ఆందోళన, నిద్రలేమి, ప్రవర్తనా సమస్యలు వంటి ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుందని అనేక అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి.ప్రపంచంలోని వివిధ దేశాలు ఈ సమస్యను గంభీరంగా పరిగణిస్తున్నాయి:అమెరికా: 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు విధించే చట్టాలు అమల్లో ఉన్నాయి.యూరోపియన్ యూనియన్: డిజిటల్ సేవల చట్టం (ఐఅస్త్రఝ్రీ ౫వతీజఱవెం౯౬) ద్వారా పిల్లల రక్షణ, వయస్సు ధృవీకరణ, హానికర కంటెంట్ నియంత్రణపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు.ఆస్ట్రేలియా: సోషల్ మీడియా వయోపరిమితి అమలులో కఠిన విధానాలు తీసుకొస్తోంది.



దక్షిణ కొరియా: ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాన్ని తగ్గించేందుకు "షట్‌డౌన్" విధానాలు అమలు చేసిన అనుభవం ఉంది.చైనా: మైనర్లకు ఆన్‌లైన్ గేమింగ్ సమయాన్ని కఠినంగా పరిమితం చేసింది.ఇవి సూచిస్తున్న దేమిటంటే-డిజిటల్ ప్రపంచం ఉపయోగకరమే అయినా, నియంత్రణ లేకపోతే అది బాల్యం మానసిక వికాసాన్ని దెబ్బతీయగలదు.

**తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వాల బాధ్యత**

పిల్లల డిజిటల్ అలవాట్లలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. పిల్లలు పెద్దలను అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో మునిగిపోయి ఉంటే, పిల్లలు కూడా అదే అలవాటు పడటం సహజం. కాబట్టి: ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.భోజనం,నిద్ర సమయంలో డిజిటల్ పరికరాలను దూరంగా ఉంచాలి.కుటుంబ సభ్యులంతా కలిసి ఆడే ఆటలు, సంభాషణలు, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి.సోషల్ మీడియా వినియోగంపై పిల్లలతో తరచూ చర్చించాలి.ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి.

ఇటీవల జరిగిన కొన్ని విషాద సంఘటనలు-ఆన్‌లైన్ గేమింగ్ ప్రభావం, విదేశీ సంస్కృతి మోజు, సోషల్ మీడియా ఒత్తిడి-సమాజాన్ని కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.వయస్సు ధృవీకరణను ఆన్‌లైన్ వేదికలకు తప్పనిసరి చేయాలి.

మైనర్లకు హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.పాఠశాల స్థాయిలో డిజిటల్ సాక్షరత (ఐఅస్త్రఝ్రీ ౫వతీఝషఎ) బోధనను ప్రవేశపెట్టాలి. కృత్రిమ మేధస్సు విద్యలో సృజనాత్మకతను పెంచే సాధనంగా ఉపయోగపడాలి గాని, స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు. సాంకేతికత మనిషికి సేవ చేయాలి,మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు.

**డిజిటల్ యుగంలో నియంత్రణే రక్షణ..**


బాల్యం అనేది మానసిక, శారీరక, భావోద్వేగ వికాసానికి పునాది దశ. ఈ దశలో పిల్లలసృజనాత్మకతను, ప్రశ్నించే స్వభావాన్ని, స్వతంత్ర ఆలోచనను సంరక్షించడం మనందరి బాధ్యత. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగానిరాకరించడం సాధ్యం కాదు.కానీ దాన్ని నియంత్రించడం మాత్రం సాధ్యమే.తల్లిదండ్రులు చిత్తశుద్ధితో ముందడుగు వేస్తే, సమాజం సహకరిస్తే, ప్రభుత్వాలు దృఢ నిర్ణయాలు తీసుకుంటే,మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. ప్రశ్నించడం ఆపని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచించడం ఆపని సమాజమే రేపటి ప్రగతికి నేటి పునాది.



**మేకిరి దామోదర్**
సామాజిక విశ్లేషకులు
జిల్లా: వరంగల్
ఫోన్ : 9573 666650

# మున్సిపల్ పీఠం..ఎవరికి సొంతం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య హోరాహోరీ
- అదృష్టం ఎవరినీ వరిస్తోందో...
- నేడు తెలనున్న భవితవ్యం



**తాండూరు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాండూరు పట్టణంలోని 36వార్డులలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపీ పార్టీ ల మధ్యలో నే హోరాహోరీగా పోటి నెలకొంది. అధికార పార్టీ కాంగ్రెస్ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులు 36 వార్డులలో పోటిలో ఉన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులు 36వార్డులలో పోటిలో ఉన్నారు. అయితే బీజేపీ మాత్రం 18స్థానాల్లో పోటిలో ఉన్నారు. ఎంఐఎం పార్టీ కూడా 17స్థానాల్లో పోటిలో ఉన్నారు. ఎవరికివారు ప్రచారంలో మునిగిపోయారు. ఓటర్లు ఆకర్షించేందుకు పోటిపడుతున్నారు. ఉదయం సాయంత్రం ప్రచారపర్వం కొనసాగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి 36వార్డులలో ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ ల విజయం కోసం అహర్నిశలు కృషి చేశారు.బుయ్యని శ్రీనివాస్ రెడ్డి చేతికి గాయం అయినా కూడా లేక్క చేయకుండా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ప్రతిఓక్కరీని అప్యాయత తోపలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. 36వార్డులలో కాంగ్రెస్ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తన బుజష్కాందాలపై బారం మోస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.వార్డులలో ఇంటింటికి తిరుగుతూ చిరునవ్వుతో పలకరించారు. 36వార్డులలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను విజయ తీరలవైపు తీసుకెళ్లాలని ముందుకు సాగారు.మున్సిపల్ పితం బిఆర్ఎస్ కైవసం చేసుకోవాలని కంకణ బద్ధులై ప్రచారం కోనసాగించారు.పైలెట్ కు తోడుగా సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ తనదైన శైలిలో ఓటర్లను అకట్టుకున్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు కృషి చేశారు.ద్వీచక్రవాహనపై తిరుగుతూ కౌన్సిలర్‌లకు మద్దతు పలికారు. 36 వార్డులలో సీనియర్ సిటిజన్ లను అప్యాయతతో కలిశారు. తన మిత్రుడు పట్లోళ్ళ నర్సింహులును ఎలాగైనా సరే చైర్మెన్ పీఠం కైవసం చేయాలనే ఉద్దేశంతో కృషి చేశారు. ఎదిఎమైనప్పటికిని పురపోరులో విజయం ఎవరి సొంతమో వేచి చూడాల్సిందే..

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్



**ఉప్పల్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** ఉప్పల్ సమ్మేళ్ భవన్ సమీపంలోని ఇండస్ట్రియల్ కార్మికుల కార్యాలయం ముందు కార్మికులు భారీ సంఖ్యలో నిరసనకు దిగారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు ఎర్రజెండాలతో నినాదాలు చేస్తూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, పని గంటలు పెరిగే అవకాశం ఉందని, భద్రతా హామీలు తగ్గుతున్నాయని వారు ఆరోపించారు. ఈ నిరసనలో పలువురు యూనియన్ నాయకులు పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికుల ఐక్యతతోనే తమ హక్కులను సాధించగలమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన శాంతియుతంగా కొనసాగింది. పోలీసులు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు.

## లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్

- వికారాబాద్ ఎస్పీ స్నేహ మేహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపినారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా, జిల్లాలోని నాలుగు మునిసిపల్ పట్టణాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో, అలాగే కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో,విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఫలితాలు వెలువడిన అనంతరం కూడా ప్రజలు సంయమనం పాటించాలని, ఉత్సాహంలో ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ గారు తెలిపినారు. అదేవిధంగా, కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో నిర్దిష్ట పరిధిలో సి ఆర్ పి సి 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉన్న సమయంలో ఐదుగురికి మించి గుమికూడడం, నినాదాలు చేయడం, లౌడ్ స్పీకర్లు, డీజేలు, సౌండ్ బాక్స్‌లు లేదా ఇతర శబ్ద విస్తరణ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాఅన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, డీజే యజమానులు, ఈవెంట్ నిర్వాహకులు మరియు వారి అనుచరులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తయ్యేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# కార్మిక వ్యతిరేఖ లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

- రైతు వ్యతిరేక విధానాలు నశించాలి
- సార్వత్రిక సమ్మె సంపూర్ణం



**శివ్వంపేట, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ పాల్పడుతున్నా ప్రజా, కార్మిక, రైతు, వ్యతిరేఖ విధానాలకు నశించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివ్వంపేట లోని కోదండ రామాలయం నుండి అన్నీ కార్మిక సంఘాలు ర్యాలీ నిర్వహించి తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై గంటకు పైగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సీఐటీయూ సంఘం జిల్లా ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. అలాగే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని వి.భ.జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు, అంగన్వాడీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, ఆర్పీలు ,హాస్పిటల్ వర్కర్స్, భవన నిర్మాణ,హామాలి కార్మికుల, మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని , వివోఏ, ఆర్పిలకు సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికుడికి కల్పించాలని, కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని మండలంలో ఉన్న పరిశ్రమలను బంద్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్, ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, గోపమ్మ, రేణుక. మధ్యాహ్న భోజనం యూనియన్ నాయకురాలు దుర్గమ్మ. మిషన్ భగీరథ సంఘం నాయకులు స్వామి, వెంకటేష్, ప్రభాకర్, కుమార్, మాధవి,నిర్మల, బాలకృష్ణ, నర్సింలు వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓట్ల లెక్కింపు


- అభ్యర్థులు ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం
- సెల్‌ఫోన్‌ల అనుమతి నిరాకరణ
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం వికారాబాద్ పట్టణం లో ఎస్ ఎ పి కళాశాల నందు ఏర్పాటు చేసిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని , కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమతి ఉన్న సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకే ప్రవేశం ఉంటుందని, 34 వార్డ్స్, 12 టేబుల్స్, ఒక సూపరింటెండెట్, ఇద్దరు అసిస్టెంట్ లు ఒక టేబుల్ కు ముగ్గురు చొప్పున ఏర్పాటు చేస్తునట్లు , కౌంటింగ్ హాలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేయాలనీ , ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ అనుమతి లేదని అధికారులకు ఆదేశించారు..కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమై, నిర్ణీత దశలవారీగా కొనసాగుతుందని తెలిపారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ బ్యాకప్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని,అభ్యర్థులు వారి ప్రతినిధులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా మీడియా ద్వారా తెలియజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ , ఎస్ ఐ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ప్రభుత్వం జీహెచ్ఎంసీనీ మూడు కార్పొరేషన్‌లుగా విభజిస్తూ శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో విలీనం చేస్తూ తేది 11.02.2026 జీఓ. ఎంఎస్. నెంబర్. 55 ఇష్యూ చెయ్యడం అయినదనీ ఈ నిర్ణయాన్ని శంషాబాద్ ప్రాంత ప్రజల తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. శంషాబాద్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్య ప్రాంతం. అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాలు వంటి అనేక కీలక అంశాల దృష్ట్యా ఈ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ అవసరం ఉంది. శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో విలీనం చేయడం వలన స్థానిక అవసరాలు, సమస్యలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతలు సరైన రీతిలో ప్రతిబింబించే అవకాశాలు తగ్గిపోతాయి. కాబట్టి, జీహెచ్ఎంసీ పరిధిలోని శంషాబాద్ జోన్‌తో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోని సమీప ప్రాంతాలను కలిపి ప్రత్యేకంగా "శంషాబాద్ కార్పొరేషన్" ను ఏర్పాటు చేయవలసిందిగా వినమ్రంగా మనవి చేస్తున్నాము. దీనివల్ల ప్రాంతీయ అభివృద్ధి సమతుల్యంగా సాగి, ప్రజలకు సమర్థవంతమైన మరియు వేగవంతమైన పౌరసేవలు అందే అవకాశం ఉంటుంది. పై విషయమై ప్రభుత్వం తక్షణం పునరాలోచించి, శంషాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాము. లేనిపక్షంలో ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే విధంగా ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని శంషాబాద్ జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.



# పోలీసులు అప్రమత్తంగా ఉండాలి




**మక్తల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి మక్తల్ సీఐ రామ్ లాల్ భద్రతాపరమైన కీలక సూచనలు జారీ చేశారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి కేవలం పోటీ చేసిన అభ్యర్థి, ఎలక్షన్ ఏజెంట్, కౌంటింగ్ ఏజెంట్‌లకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అనుమతి లేని వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి ద్రవపదార్థాలు, సెల్ ఫోన్లు, అగ్గిపెట్టె మరియు ఇతర నిషేధిత వస్తువులు తీసుకురావడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రవేశ ద్వారాల వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే అనుమతించాలన్నారు. మీడియా ప్రతినిధులు కూడా తప్పనిసరిగా అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉండాలని, సరైన గుర్తింపు పత్రాలు ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించాలని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు, అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద, సిసి కెమెరాలు, ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు.కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.

### విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపులుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు అని మోడల్ కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మీడియా పాయింట్ మరియు మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

## బివిఆర్ ఐటీలో ఘనంగా ప్రారంభమైన జాతీయ సదస్సు



**నర్సాపూర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎరిస్ 2026 జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది, రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు, యువ శాస్త్రవేత్తలు పాల్గొని సరికొత్త పరిశోధనలను పంచుకోనున్నారు ,ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ ఆర్ కృష్ణమోహన్ రావు అసోసియేట్ డైరెక్టర్ డి ఆర్ డి ఎల్ హైదరాబాద్ హాజరై ప్రసంగించారు. వేగవంతమైన ప్రతిస్పాదన అవసరమయ్యే పరిస్థితుల్లో కాంప్యుటేషన్ సాధనాల అవసరాన్ని ప్రస్తావించారు. దేశీయ గ్లోబల్ ప్రయోజనాల రక్షణకు బలమైన వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు. అనంతరం విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ ఎరిస్ 2026 ను స్టార్ కన్సార్టియం గా అభివర్ణించి సంయుక్త పరిశోధనకు ఇది ఒక విలువైన వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి వి ఆర్ ఐ టి ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, విభాగాధిపతి మృణలిని శశాంక, అధిపతులు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాపిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సలావుద్దీన్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
13 ఫిబ్రవరి 2026

# పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే..

- అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్న ఎమ్మెల్యే
- నంది హిల్స్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్
- పలు సమస్యలు గుర్తింపు
- వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప, అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ 30 వ వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నడక సాగించారు. నంది హిల్స్ పార్కులో నిర్మిస్తున్న సామూహిక భవన నిర్మాణ పనులను పరిశీలించారు. టిఎంఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలోని రోడ్ల వెంట నడక సాగించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటు, మురికి కాలువలను నిర్మాణం లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వనపర్తి లో రాజకీయాలకి అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి పట్టణం హరిజనవాడకు చెందిన యువకుడు నవీన్ కు హైదరాబాద్ గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు



ప్రమాదంలో తన ఎడమ చేయి వెనుక విరిగిపోయింది. దాంతో బాధితుడు వనపర్తి లోని సుధా నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్నాడు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం సుధా నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న యువకుడు నవీన్‌ను పరామర్శించి ప్రమాదానికి గాల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై తాను బైకు మీద ప్రయాణం చేస్తున్నప్పుడు వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొనడంతో కింద పడ్డారని దాంతో ఎడమ చేయి విరిగిపోయినట్లు బాధితులు వాపోయాడు. ఈ సందర్భంగా సుధా నర్సింగ్ హోమ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ తో ఎమ్మెల్యే మాట్లాడారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపు

ఉన్నత చదువులతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, మానసికోల్లాసం తో పాటు, దేహదారుఢ్యం సమకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం క్రికెట్ క్రీడా పోటీలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తోందని, క్రీడాకారులు ఈ సదా వకాశాన్ని వినియోగించుకుని గొప్ప క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. 80 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే జింకను, 60 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే పులి వేటాడి చంపుకుని తింటుందని, జింక భయంతో వెనకకు చూస్తూ పరిగెత్తుతుండడంతో పులి సులభంగా జింకను పట్టుకుంటుందని, విద్యార్థులు కూడా వారి లక్ష్యాన్ని నిర్ధారించుకొని ప్రత్యర్థులు ఎంత సమర్థులైన మీరు కూడా పులిలా లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

### మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

గోపాల్పేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. సన్నబియ్యంతో వండిన అన్నంతో పాటు, పప్పు కూరగాయలను, రాగిజావను ఆయన చూశారు. విద్యార్థులకు తయారుచేసే భోజనం పట్ల అశ్రద్ధ వహించరాదని, ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో నాణ్యవంతమైన భోజనాన్ని మెనూ ప్రకారం వట్టించాలని ఆయన అధికారులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మార్పులను తీసుకువచ్చిందని విద్యా వ్యవస్థను బలోపేతం చేసి తెలంగాణకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ముందుకెళుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 14ను వీర జవాన్ల దినోత్సవంగా జరుపుదాం..



**మక్తల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 ని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటామని గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే. సత్యనారాయణ గౌడ్ నారాయణ పేట జిల్లా భజరంగ్ దళ్ కో- కన్వీనర్ పి.భీమేష్ మాట్లాడుతూ ప్రేమికుల రోజు ను పాశ్చాత్య దేశాల విష సంస్కృతి విడనాడాలని సూచించారు. ఫిబ్రవరి 14 న పుల్వామా దాడిలో దేశం కోసం వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లను స్మరించుకుని, వారికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, ప్రఖండ సహ సంయోజక్ మూర్తి, మండల సంయోజక్ రామాంజనేయులు, గోరక్ష ప్రముఖ్ నాగరాజ్. గోరక్ష సహ ప్రముక్ అక్షయ్, నవీన్, అంజి, శివ, ఆనంద్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట-మెదక్ రహదారిపై సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన ర్యాలీ



**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు బాలయ్య, కమిటీ నాయకులు గురుమూర్తి, వెంకటరామిరెడ్డి, నాగేందర్, ఎర్రోళ్ల సామి, గణేష్ రెడ్డి, తోపాటు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**వెల్దండ, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా పరిపాలన అధికారి చంద్రశేఖర్ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు అదనపు కలెక్టర్, ఏవో కు, అదేవిధంగా కల్వకుర్తి ఆర్డిఓ జనార్ధన్ రెడ్డికి కూడా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ శిరీష వెంకటేష్, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అథారిటీ వనపర్తి, అమర్చింత, ఆత్మకూరు, కొత్తకోట, పెబ్బేర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వనపర్తి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఏ మున్సిపాలిటీకి అదే మున్సిపాలిటీ పరిధిలో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సింగాయపల్లి. పెబ్బేరు ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల జాతీయ రహదారి పక్కన, కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమర్చింత జిల్లా పరిషత్ హైస్కూల్ అమర్చింత లో లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు అంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఉదయం 8 గంటలకు ప్రారంభమయి మధ్యాహ్నం వరకు అన్ని ఫలితాలు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లెక్కింపు కేంద్రాల్లో ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని, గుర్తింపు కార్డు లేని వ్యక్తులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేదని తెలియజేశారు. ఎన్నికల అభ్యర్థితో పాటు ఒక ఏజెంట్ ను మాత్రమే లెక్కింపు కేంద్రంలోనికి అనుమతించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం , డీఎస్పీ వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## కార్మికులకు శాపంగా మారిన నూతన చట్టాలను రద్దు చేయాలి



**మెదక్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోర్టు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గౌరీ తెలిపారు గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వెల్దుర్తి మండలం లో పలు వ్యాపార వాణిజ్య సంస్థలను మూసి వేయించారు అనంతరం నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టు కార్మికుల పాలిట మరణ శాసనంగా మారాయని ఆయన అన్నారు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు అంత ఐక్యంగా పనిచేద్దామని పలువురు కార్మికులకు ఆయన సూచించారు విద్యుత్ సవరణ చట్టం 2025 బి బి జి రామ్ చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను కేంద్ర ప్రభుత్వం అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భారీ భద్రత

- జిల్లా ఎస్పీసునిత రెడ్డి


**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భారీ భద్రతా ఏర్పాట్లు అమల్లో ఉన్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి,కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు, మున్సిపాలిటిలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద 850 మంది పోలీసుఅధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన మూడంచల భారీ భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించేందుకు అనుమతి లేదని, సంబంధిత అధికారులు నిర్దేశించే తేదీల్లో మాత్రమే విజయోత్సవాలు జరుపుకోవాలి లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 బి ఎన్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీంలు, డాగ్ స్క్వాడ్ టీమ్స్, బాంబు డిస్పోసల్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచామని. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎస్పీ ప్రజలకు, అభ్యర్థులకు,గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చటం, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం. జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలు అల్లర్లు సృష్టించే వారిని, నిబంధనలకు



విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి. ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, అలాగే, ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నాగర్‌కర్నూల్ వాసి కందనూలు నిరంజన్‌కు అరుదైన గౌరవం

- ఆయన సేవలకు గాను మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు




**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** వివిధ రంగాలలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు తో సత్కరించారు. వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన కందనూలు నిరంజన్ కు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు తో ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్, ప్రముఖ సినీ నటులు శ్రీనివాస్ చేతుల మీదుగా మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా కందనూలు నిరంజన్ మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు దక్కడం గర్వంగా ఉందని తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడంతో ఆనందంగా ఉంది అని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మున్నా, రాష్ట్ర అధ్యక్షులు నయీమ్, కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత, మన ఫౌండేషన్ అధినేత ఎస్ కావేరి మరియు ప్రముఖ సినీ నటులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా చేయడమే సీఎం కప్పు ఉద్దేశమని జిల్లా కలెక్టర్, స్పోర్ట్స్ చైర్పర్సన్ హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం క్రీడాకారులను వారిలో దాగి ఉన్న ప్రతిభ పాటలను వెలికి తీయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీల నిర్వహణను చేపడుతుందని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పిఈటిల పైన ఉన్నదని చెప్పారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలలో పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు. టీం స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని చివరి అవకాశం వరకు కలుపు కోసం క్రీడాకారులు కృషి చేయాలని అన్నారు. సిద్దిపేట జిల్లా క్రీడల్లో ముందుందని క్రీడ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను తీసుకొని మరింత ప్రాక్టీస్ చేసి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సిద్దిపేట బ్రాండ్ ను కొనసాగించాలని క్రీడాకారులకు సూచించారు. వచ్చే సంవత్సరం తప్పనిసరిగా వ్యాయామ విద్య పీరియడ్లకు ఉండేటట్టుగా చర్యలు చేపడుతున్నట్టుగా చెప్పారు. సీఎం కప్ సిద్దిపేట జిల్లా స్థాయి




క్రీడోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తాను విద్యార్థి దశలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా రాణించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా యువజన యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య మాట్లాడుతూ ఈ పోటీలపై విస్తృత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీని జనవరి 7 నుండి జిల్లాలో నిర్వహించడం జరిగింది. పర్యవసరంగా జిల్లా వ్యాప్తంగా 17వేల మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగింది అని చెప్పారు.. ఇప్పటివరకు గ్రామ క్లస్టర్ మండల్ నియోజకవర్గ స్థాయిలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి దశకు ఎంపిక చేయడం జరిగింది. వివిధ దశలలో జిల్లాలోని మండల అధికారులతో పాటు జిల్లా క్రీడా సంఘాలు, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా పోటీలు నిర్వహించడం జరిగింది. సిద్దిపేట, గజ్వేల్, కొండపాక కేంద్రాలలో 21 క్రీడాంశాలలో మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయి. ఈ జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొనే సిద్దిపేట జిల్లా జట్లకు ఎంపిక చేయడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలో విజేతలుగా నిలిచే క్రీడాకారులకు స్వర్ణ పతకానికి 25000 రజతానికి 15000 కాశ్య పతకానికి పదివేల రూపాయలుప్రభుత్వం అందజేయడం జరుగుతుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు జెడ్పి సీఈవో రమేష్, డీఎస్పీడీవో హమీద్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవి నాయక్, పాఠశాలలో క్రీడా కార్యదర్శి సౌందర్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అశోక్, కార్యదర్శి హరికిషన్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పోటీల ప్రారంభ సూచికంగా శాంతి కపోతాలు ఎగరవేసారు.. కాగా నేడు బాలుర విభాగంలో కబడ్డీ ,వాలీబాల్ ,కోకో, ఫుట్బాల్, హ్యాండ్ బాల్ పోటీలతో పాటు వ్యక్తిగత క్రీడా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకుల తెలిపారు.

## ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి కార్యాలయ సొంత భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఈ నెల 13వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండతో ఇంటింటికి ఉచిత సోలార్ విద్యుత్
- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి- రాజు



**ఆత్మకూర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):** నిరుపేదల అందరికీ ఉచితంగా ఇంటింటికి సోలార్ విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి - రాజు అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అండతో 2000 గృహాలకు ఉచిత సోలార్ విద్యుత్ అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా మొదటి విడతగా 260 గృహాలకు ఎంపిక చేశామనే సర్పంచ్ మహేశ్వరి రాజు అన్నారు. అందులో భాగంగా సోలార్ పరికరాలను ఇంటింటికీ ఉచితంగా సర్పంచి లబ్ధిదారులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత సోలార్ ఇంటిపైన ఏర్పాటు చేసుకోవడం వల్ల ఉచితంగా విద్యుత్తును వాడుకోవడంతో పాటు మిగిలిన సోలార్ విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దాని ద్వారా లబ్ధిదారులకు అదనంగా ఆదాయం కూడా వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మొదటి విడతగా పరకాల నియోజకవర్గంలో ఆత్మకూరు మండలానికి ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక దృష్టితో అందించినందుకు సర్పంచి పర్వతగిరి మహేశ్వరీ- రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, వార్డ్ మెంబర్ బయ్య కుమారస్వామి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** రెండో ఆర్డినరీ మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ హాల్స్‌లో ఏర్పాటు చేసిన టేబుళ్లు, సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, సీసీ కెమెరాల వ్యవస్థ, అభ్యర్థుల ప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ రాంరెడ్డి, వరంగల్ ఆర్డీఓ సుమ, వర్ధన్నపేట సీఐ కె. శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ సాగర్, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



- టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** టీఎన్జీవోస్ యూనియన్ నర్సంపేట తాలూకా కార్యవర్గ సమావేశం తాలూకా అధ్యక్షులు సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం హాజరై, సమావేశమును ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యలు పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని,పి ఆర్ సి ని వెంటనే అమలు పరచాలని,ఎంప్లాయి హెల్త్ స్కీంను అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని,ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు ,జిల్లా సహాయ కార్యదర్శులు గణేష్, వంశీ, జిల్లా నాయకులు సుమన్ జిత్ర తాలూకా నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ ,రమాదేవి ,లక్ష్మణ్, శ్రీధర్, అనిల్,సూర్యతేజ,శివకుమార్,, కుమార్,పాషా, మీనా, అరుణ మల్లికార్జున,సందీప్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుని అరెస్టు

- 11.4 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** చోరీలకు పాల్పడుతున్న ఘరానా గజదొంగను జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఎస్పి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరాలను ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న రాత్రి దొంగతనాల 7 కేసులను ఛేదిస్తూ పోలీసులు గజదొంగను అరెస్టు చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడు టేకం రామారావు తుకారం (40), గ్రామం, ధంతనపల్లి గ్రామపంచాయితీ, ఉట్నూర్ మండలానికి చెందినవాడని. ఇప్పటివరకు నిందితుడిపై మొత్తం 36 కేసులు నమోదై ఉండగా, కరీంనగర్ మరియు సిద్దిపేట్ ప్రాంతాల్లో దొంగతనాలు చేసినందుకు గతంలో రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించి జనవరి నెల 6న విడుదలైన అనంతరం మళ్లీ ఉట్నూర్ మండలంలో వరుసగా ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇతనిపై ఉట్నూర్ మండల పరిధిలో క్రైమ్ నెంబర్లు 12/26, 15/26, 16/26, 17/26, 21/26, 29/26, 31/26గా మొత్తం ఏడు రాత్రి దొంగతన కేసులు నమోదయ్యాయి. గత నెల 6న విడుదలైన క్షణం నుండి మంచిర్యాలలో స్కూటీ దొంగతనం చేసి ఉట్నూరుకు వచ్చి, ఊరు శివారులో పాడుబడ్డ ఇళ్లలో, నిర్మాణం జరుగుతున్న ఇళ్లలో నివాసం ఉంటూ, రాత్రి సమయాలలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. గురువారం ఉదయం దొంగిలించిన బంగారం, వెండి సామాగ్రితో మంచిర్యాల వైపు పారిపోతుండగా కొత్తగూడ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి నిందితుడిని పట్టుకున్నట్లు వివరించారు.

మొత్తం 11.4 తులాల బంగారం మరియు 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ప్రతి తప్పకుండా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో పట్టణాలలో వీధులలో ప్రత్యేకంగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న సమయంలో దొంగతనాలు జరగకుండా ఉంటాయని, ఒకవేళ జరిగినప్పుడు వాటిని చేదించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పట్టణంలో జిల్లా పోలీస్ శాఖ వివిధ రకాల స్వచ్ఛంద సంస్థల ద్వారా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.

దొంగతనం జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ యూనిట్ వచ్చేంతవరకు సంఘటన స్థలం యజమానులు, కుటుంబ సభ్యులు, మిత్రులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన క్లూస్ టీం వ్యవస్థ విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. దొంగతనాలను అరికట్టడానికి ఊర్లకు వెళ్లే సమయంలో యజమానులు ప్రజలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ని సంప్రదించి తమ వివరాలను పొందుపరచాలని రాత్రి పెట్రోలింగ్ సమయాల్లో పోలీసులు సంచరిస్తూ అప్రమత్తతో ఉంటారని తెలిపారు. పెద్ద పెద్ద తాళాలు బయటకు కనిపించే విధంగా వేసి, దొంగలకు అవకాశాలు ఇవ్వవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఎస్సై గుంపుల విజయ్ మరియు పోలీస్ సిబ్బంది ఆర్ శ్యామ్ రావు, బి నరేష్, ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

### స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

3 వెండి కడియాలు - 7 తులాలు
1 బంగారు హారం - 5 తులాలు
6 బంగారు ఉంగరాలు - 2.4 తులాలు
2 జతల బంగారు కమ్మలు - 1 తులం
1 జత బంగారు మాటీలు - 0.5 తులం
1 బంగారు చైన్ - 2.5 తులాలు
2 జతల వెండి పట్టీలు - 13 తులాలు

## పదేళ్లలో రాని నిధులు.. ఇప్పుడు మంజూరు చేశాం..

- 5 ఏళ్లలో నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం..
- రూ. 530 కోట్లతో తాగునీటి సరఫరా పనులకు శ్రీకారం..
- మేయర్ సుధారాణితో కలిసి పలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



**హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని, ఐదేళ్ల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని చేసి చూపిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం బీటీ రోడ్లు సహాఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా 5వ డివిజన్ పరిధిలో రూ. 90 లక్షల వ్యయంతో మర్కాజీ స్కూల్ నుండి మంగలి వాగు బ్రిడ్జి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే, 30వ డివిజన్ చిల్డ్రన్ పార్కులో రూ. 70 లక్షలతో చేపట్టనున్న మౌలిక వసతుల కల్పన పనులకు భూమి పూజ చేశారు.

### నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం

నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. "గత 10 ఏళ్లలో నియోజకవర్గానికి రాని నిధులను ప్రభుత్వం నుంచి సాధించామని,ముఖ్యంగా వాటర్ సప్లై మెరుగుపరచడం కోసం రూ. 530 కోట్ల భారీ నిధులను మంజూరు చేయించాం. త్వరలోనే పశ్చిమ పరిధిలో నీటి ఇబ్బందులు లేకుండా చేస్తాం" అని స్పష్టం చేశారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో ఎమ్మెల్యే నాయిని చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో వార్డుల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరి స్తున్నట్లు తెలిపారు. క్వాలిటీతో కూడిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, రావుల కోమల, డివిజన్ అధ్యక్షులు స్రవంతి,రమేష్,నాయకులు బొంత సారంగం,మాజీ కార్పొరేటర్ మాధవి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఉత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

**కాళేశ్వరం/మహదేవాపూర్, ఫిబ్రవరి 13 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, దేవాలయ ఉప ప్రధానార్చకులు పనకంటి పనీంద్ర శర్మ అందించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కూడా ఆహ్వాన పత్రికను అందించి మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు. మహాశివరాత్రి రోజు జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారిని కోరారు.

## వలస కూలీలకు న్యాయ సేవాధికార సంస్థ అండ



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలానుసారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ బొల్లికుంటలోని ఇ.యస్.కె. మార్క్ ఇండస్ట్రీస్ ఇటుక బట్టీలో రెస్క్యూ నిర్వహించారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రం నుండి వచ్చిన వలస కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న విషయాన్ని మరియు కనీస అవసరాలు కల్పించకుండా ఉండటాన్ని న్యాయమూర్తి స్వయంగా గుర్తించి, వారికి విముక్తి కల్పించి, స్వంత రాష్ట్రమైనటువంటి ఒడిశా రాష్ట్రానికి పంపించేలా ఏర్పాట్లు చేయాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ను ఆదేశించారు. ఎనిమిది మంది వలస కార్మికులు అతి దయనీయ స్థితిలో పని చేయడాన్ని గమనించారు. వారి పని వేళలు, వారికి అందుతున్న సౌకర్యాలు, వేతనాల గురించి ఆరా తీయగా.. వారు తీవ్రమైన శ్రమ దోపిడికి గురవుతున్నట్లు వెల్లడైంది. దీంతో తక్షణమే స్పందించిన న్యాయమూర్తి, సంబంధిత అధికారులను పిలిపించి కార్మికుల పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించేలా ఆదేశించడమే కాకుండా, వారు గౌరవప్రదంగా తమ స్వంత రాష్ట్రానికి చేరుకునేలా రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. న్యాయమూర్తి చొరవతో వెట్టి చాకిరి నుండి బయటపడిన కార్మికులు, తమను ఆదుకుని స్వస్థలాలకు పంపిస్తున్నందుకు న్యాయస్థానానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు, బాధితులకు అండగా ఉంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, మామునూరు సబ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీకాంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, కార్మికులు, ఇటుక బట్టీ నిర్వాహకుడు శివకృష్ణన్, పారా లీగల్ వాలంటీర్ హనుకాంత్ పాల్గొన్నారు. అంతేకాకుండా ఇటుక బట్టి నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయాలంటూ లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు.

## కాళేశ్వరాన్ని దర్శించిన నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు



**కాళేశ్వరం, ఫిబ్రవరి 13 (జనం సాక్షి) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరం ను నేషనల్ ఎస్ సి కమిషన్ సభ్యులు వొడ్డేపల్లి రాంచందర్ రావు మరియు ములుగు జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ గంగాధర్ వేరువేరుగా సందర్శించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన వారు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి అభిషేకం నిర్వహించిన అనంతరం శుభానంద అమ్మవారి ఆలయంలో అర్చక స్వాములు వారికి స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ , అర్చకులు పాల్గొన్నారు.

## ముక్తేశ్వర శుభానంద దేవిల తెప్పోత్సవానికి ఏర్పాట్లు

**కాళేశ్వరం , ఫిబ్రవరి 13, ( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం కాళేశ్వరం లో మహాశివరాత్రి రోజు ముక్తేశ్వర స్వామి శు భానంద దేవి ల తెప్పోత్సవానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సరస్వతి ఘాట్లోని త్రివేణి సంగమం వద్ద భద్రాచలం ఎటపాక నుంచి వచ్చిన కూలీలు తెప్ప సామాగ్రితో హంస ఆకృతిని తయారు చేస్తున్నారు. దాదాపు 60 డ్రమ్ములు ఉపయోగించి 30 మంది వరకు కూర్చునే విధంగా తెప్పను తీర్చిదిద్దుతున్నారు. దీనికి ఒక మోటారు పడవను అమర్చి మహాశివరాత్రి రోజు కళ్యాణం అనంతరం రాత్రి 7 గంటల నుండి ఉత్సవమూర్తులతో తెప్ప పై జలవిహారం చేయించనున్నారు.



## మున్సిపల్ ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- నిబంధనలు తప్పకుండా పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ టీటీడీసీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ హాళ్లు, భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, వెలుతురు తదితర సదుపాయాలను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. మొత్తం నాలుగు హాళ్లలో కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 49 వార్డులకు గాను ఒక్కో వార్డుకు ఒక్కో టేబుల్ చొప్పున 49 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో సుమారు 180 మంది శిక్షణ పొందిన సిబ్బంది విధులు నిర్వహించనున్నారని తెలిపారు. ఒక్కో టేబుల్ వద్ద మూడు రౌండ్ల లెక్కింపు ఉండగా, ప్రతి రౌండ్‌కు సుమారు 90 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, వేగం కంటే ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం 2 గంటలలోపు ఫలితాలు వెల్లడయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్ మాట్లాడుతూ, పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించినట్లే కౌంటింగ్‌ను కూడా క్రమశిక్షణతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద సిబ్బంది, ఏజెంట్లకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అధికారులు రాథోడ్ రవీందర్, రమేష్, ఫణిందర్ తదితర రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, (జనంసాక్షి):నేడు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓట్లు లెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బ్యాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు




తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు.గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు.లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.జనరల్ అబ్జర్వర్ పాండా దాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ను చాలా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యాలిడిటీ, ఇన్ వ్యాలిడిటీ ఓట్ల గురించి ఆర్వోలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఒకసారి ఒక ఓటును రైట్, రాంగ్ గా నిర్ధారించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి నిర్ణయాన్ని మార్చుకోకూడదని అన్నారు.కౌంటింగ్ సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని అన్నారు.ఈ శిక్షణ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్ ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి



వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : కౌంటింగ్ ప్రక్రియలో అభ్యర్థులు,ఏజంట్లు అప్రమత్తంగా ఉండాలని,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి,పెబ్బేరు బి.ఆర్.ఎస్ అభ్యర్థుల మిత్రపక్షం సి.పి.ఎం అభ్యర్థులతో సమావేశమై శుక్రవారం జరగబోయే కౌంటింగ్ ప్రక్రియలో అనుసరించాల్సిన అంశాలను నియమ నిబంధనలు గూర్చి సవివరంగా వివరించారు.చివరి ఓటు లెక్కింపు వరకు అభ్యర్థులు,ఏజంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎన్నికలలో హోరాహోరీగా పోరాడిన అభ్యర్థులకు, బి.ఆర్.ఎస్ శ్రేణులకు, సమన్వయం చేసిన నాయకులకు నిరంజన్ రెడ్డి, శుభాకాంక్షలు,అభినందనలు,ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బిఆరెస్ అధ్యక్షులు గట్టు యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ ,పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు ఎల్లస్వామి పోటీచేసిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన సదస్సు



నేరేడుచర్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియపై గురువారం పట్టణంలోని టౌన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. 15 వార్డులకు చెందిన మొత్తం 54 మంది పోటీ అభ్యర్థులకు కౌంటింగ్ విధానం, నిబంధనలపై అధికారులు సమగ్రంగా వివరించారు. అవగాహన సదస్సులో భాగంగా వ్యాలిడ్ , ఇన్వాలిడ్ బ్యాలెట్ పేపర్ల గుర్తింపు విధానం, కౌంటింగ్ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలు, అభ్యర్థులు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అభ్యర్థులు తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సదస్సుకు సహాయ జిల్లా ఎన్నికల అధికారి & కమిషనర్ సీహెచ్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడుతుందని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ ఎమ్. సందీప్ కుమార్, రిటర్నింగ్ అధికారులు మరియు పురపాలక సంఘ సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం

నిజాంపేట్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : కేంద్ర కార్మిక, రైతు సంఘాలు వివిధ రంగాల నాయకుల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయటంలో భాగంగా బాచుపల్లి మండలంలో మున్సిపల్, అంగన్వాడి, ఆశ, చిరు వ్యాపారులు, భవన నిర్మాణ, ఆటో, వివిధ పారిశ్రామిక కార్మికులు, విద్యార్థులు, యువజనులు, పెన్షనర్స్, ఉద్యోగులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ సుందరయ్య భవన్ దగ్గర నుండి మోరు మార్కెట్ బతుకమ్మ కుంట మీదుగా కోతల బొమ్మ సెంటర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో దాదాపు 350 మంది పైగా కార్మికులు,వివిధ రంగాలు,ప్రజలు ఉద్యోగులు పాల్గొన్నారు. భారీ ర్యాలీ ముగింపు సందర్భంగా సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకులు పి.సత్యం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఐఎన్టియుసి బాచుపల్లి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, టూపా బాచుపల్లి మండల అధ్యక్షులు వెంకట్రామ్యం, సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రామయ్య, నాయకులు బాచుపల్లి మండల నాయకులు దస్తగిరి మాట్లాడుతూ.....గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని వివిధ కార్మిక నాయకులు తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. విద్యుత్ బిల్లులను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇన్సూరెన్స్ రంగాలను




బహుళజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయమని తెలిపారు. కార్మికుల, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## మహిళను వేధించిన కేసులో ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష

తుంగతుర్తి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : మహిళలను వెంటపడి వేధించిన కేసులో ముద్దాయి కి ఆరు నెలల జైలు శిక్ష, రూ. 2000/- రూపాయల జరిమాన విధించినట్లు తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా గురువారం తీర్పు ఇచ్చారు, వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ ను 2017 సంవత్సరంలో అదే గ్రామానికే చెందిన దయ్యాల లింగయ్య, వెంటపడి,అడ్డగించి వేధించి తన కోరిక తీర్చమని చేయిపట్టి లాగగా కేకలు వేయగా పారిపోగా బాధితురాలు తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై యాదేందర్ కేసు నమోదు చేయగా దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు, వాదనలు విని ముద్దాయి కి ఆరు నెలల కఠిన ఖారా గార శిక్ష మరియు 2000/- జరిమానా విధించారు.ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్‌ని అధికారులు అభినందించారు.

## పంచాయతీ ట్యాంకర్ పక్కన పెట్టారు

- జనం సాక్షి ఎఫెక్ట్



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో పంచాయితీ భవనం స్థానిక ఇసుక ఉపయోగించి నిర్మాణం చేపడుతున్నారు అదేవిధంగా పంచాయితీ భవన నిర్మాణం కోసం పంచాయితీ ట్రాక్టర్ ట్యాంకర్ నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్నారు అని జనంసాక్షిలో కథనం రావడంతో గురువారం పంచాయితీ నీళ్ల ట్యాంకర్ పక్కన పెట్టి వేరే నీటితో నిర్మాణం చేపట్టేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు.కానీ నాణ్యమైన గోదావరి ఇసుకతో ఎన్నో సంవత్సరాలు పాటు ఉండే విధంగా నిర్మించాల్సిన పంచాయితీ భవనం దగ్గర స్థానిక ఇసుకను తొలగించకపోవడంతో పలువురు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్థానిక ఇసుకను తొలగించి గోదావరి ఇసుకతో పంచాయితీ భవనం నిర్మించాలని కోరుకుంటున్నారు.అక్కడ వున్న ఇసుకను తొలగిస్తారా లేదా అని వేచి చూడాలి..

## హాలియా మున్సిపాలిటీలో నేడు ఓట్ల లెక్కింపు

- ఉదయం 6.30లోపు హాజరు కావాలని అభ్యర్థులకు సూచన



హాలియా, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం నేడు ఉదయం మిర్యాలగూడ మార్కెట్ యార్డులో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థులు, వారి లెక్కింపు ప్రతినిధులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధికార ప్రతినిధులు ఉదయం 6.30 గంటలలోపు లెక్కింపు కేంద్రానికి హాజరు కావాలని మున్సిపల్ అధికారులు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఓట్ల లెక్కింపు పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. లెక్కింపు కేంద్రంలో ప్రవేశం పొందేందుకు సంబంధిత గుర్తింపు కార్డులు, అనుమతి పత్రాలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## రామాలయ అన్నప్రసాద వితరణలో పరిశుభ్రత పాటించాలి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు అందించే అన్నప్రసాద వితరణలో ఆలయ సిబ్బంది పరిశుభ్రత పాటించాలని జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి, సనాతన హిందూ ధర్మ గోసేవ ప్రచారక్ గోవిందరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం హ్యూమన్ రైట్స్ హిందూ ధర్మవాది వెలిశెట్టి రామారావుతో కలిసి ఆలయ ఈవో దామోదరరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో పనిచేసే సిబ్బంది స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణలో సరైన శుభ్రత పాటించడంలేదని, భక్తులను సరిగా రిసీవ్ చేసుకోవడం లేదని, ఏదైనా అడిగితే వారిని కసిరించుకుంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆ వినతిలో పేర్కొన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయంలో భక్తులకు ఈ అగచాట్లు ఏమిటని



ప్రశ్నించారు. అంతేకాకుండా ఆలయ పరిసర ప్రాంతాలు కూడా శుభ్రం లేకపోవడంతో వచ్చే భక్తులకు దుర్భాసన వెదజల్లుతూ ఆలయ పరిసరాలు కంపుకొడుతున్నాయని, భక్తిభావంతో వచ్చే భక్తులకు ప్రశాంతత, ఆహ్లాదం ఇక్కడ దొరకడంలేదని ఆ వినతిలో పేర్కొన్నారు. భక్తులకు అందించే అన్నప్రసాదంలో శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈవోను కోరారు.

## ఖిల్లాలో ఆగని మట్టి మాఫియా

- రాత్రిళ్ళు టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు
- మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం, చెలరేగిపోతున్న మట్టి మాఫియా...



ఖిల్లా ఘనపురం, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) : ఖిల్లా ఘనపురంలో ఆగని మట్టి మాఫియా ఆగడాలు మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మట్టి చోరులు చెలరేగిపోతున్నారు రాత్రుళ్ళు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు డిడి లు తీయకుండా విచ్చలవిడిగా మట్టిని తరలించడంపై మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు, గత కొంత కాలంగా మట్టి ని తరలింపు మండల పరిధిలోని అన్ని గ్రామలలో జోరుగా సాగుతుంది. గురువారం మామిడిమాడా రోడ్డు లో ఉన్న ఓ ప్రైవేట్ ప్లాట్ లో ఎర్ర మట్టిని లెవల్ కోసం వేయడం జరిగింది, రాత్రుళ్ళు మట్టి పోసి పగలు లేవలింగ్ చేస్తున్నారు. ఇట్టి విషయం పై మండల తహసీల్దార్ బి. సుగుణను వివరణ కోరగా మట్టి ని తరలింపు విషయం పై ఎవ్వరికి కూడా అనుమతులు ఇవ్వలేదు సంబంధిత మైనింగ్ అధికారుల అనుమతి తప్పని సారి అని అన్నారు మట్టిని నిల్వ చేసిన స్థలాన్ని పరిశీలించి తాగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయమై ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ రాత్రుళ్ళు మట్టి ని తరలించడం చట్ట రీత్య నేరం ఇక నుండి మట్టి వాహనాలు రోడ్డు పై వస్తే బంధ్షను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని మైనింగ్ సంబంధిత అధికారుల అనుమతులు తీసుకొని పగటి సమయంలోనే మట్టిని తరలించాలని అన్నారు.

# ఓట్ల లెక్కింపు బందోబస్తుకు 350 మంది పోలీసులు

- ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 163 బీఎన్ఎస్ఎస్ నిషేధ ఆజ్ఞలు అమలు
- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా

సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా 350 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహా గురువారం తెలిపారు.ఓట్ల లెక్కింపు కేంద్రం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిషిద్ధ ఆజ్ఞలు అమలులో ఉంటాయని అన్నారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నామని అన్నారు.ఈ యొక్క 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ నేటి ఉదయం 6 గంటల నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణం అయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని అన్నారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి చర్యలకు అనుమతి లేదని అన్నారు. గెలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్టీ టీములు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.

## నేడే తేలనున్న చండూరు మున్సిపాలిటీ భవితవ్యం

- ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ..!

చండూరు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : తెలంగాణ వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల పర్వం ముగింపు దశకు చేరుకుంది. చండూరు మున్సిపాలిటీలో 10 వార్డులకు జరిగిన పోలింగ్ ముగియడంతో, అభ్యర్థుల భవితవ్యం నేడు (ఫిబ్రవరి 13) తేలనుంది. నిన్నటి పోలింగ్‌లో ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.




మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ మరియు బిజెపి హోరాహోరీగా తలపడ్డాయి. రికార్డు స్థాయిలో 91.52% పోలింగ్ నమోదు కావడంతో ఏ పార్టీకి విజయం వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మరికాసేపట్లో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మధ్యాహ్నం కల్లా చండూరు మున్సిపాలిటీపై ఏ పార్టీ జెండా ఎగురుతుందో స్పష్టత రానుంది.




# రూ.3 లక్షల కోట్లు ఆవిరి

## మార్కెట్‌కు ఐటీ షాక్..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాల కంటే మెరుగైన జాబ్స్ డేటా రావడం మన మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. మెరుగైన జాబ్స్ డేటా వల్ల ఇప్పట్లో ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోవచ్చన్న అంచనాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీనికితోడు ఐటీ షేర్లను ఏఐ భయాలు వెంటాడాయి. ఇటీవల వరుస లాభాల వేళ గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమూ సూచీలపై ఒత్తిడి పడింది. ఐటీ స్టాక్స్‌ను ఆంత్రోపిక్ భయాలు ఇంకా వెంటాడుతున్నాయి. దీనికితోడు అమెరికాలో వెలువడిన జాబ్స్ డేటా కూడా ఐటీ షేర్లపై ప్రభావం చూపింది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికన్ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకుంటాయి. దీనివల్ల మన ఐటీ కంపెనీలకు ఆర్డర్లు తగ్గుతాయి. ఈ నేపథ్యంలో నేడు ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ వంటి షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 5 శాతం మేర పతనమైంది. బీఎస్‌ఈలో మదుపర్ల సంపదగా భావించే నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల కోట్లు క్షీణించింది. సెన్సెక్స్ ఉదయం 83,968.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,233.64) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 83,516.67 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 558.72 పాయింట్ల నష్టంతో 83,674.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 146.65 పాయింట్ల నష్టంతో 25,807.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.61గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5064 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



### ఐటీ షేర్లు పడేశాయ్

ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు మిశ్రమంగా ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, వాహన షేర్లలో లాభాలు కనిపించినా, ఐటీ షేర్ల నష్టాలతో సూచీలు ముందుకు కదల్లేకపోయాయి. సెన్సెక్స్ స్వల్ప నష్టంతో, నిఫ్టీ స్వల్ప లాభంతో ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 22 పైసలు తగ్గి 90.78 వద్ద స్థిరపడింది. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 1.44% పెరిగి 69.78 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, హాంకాంగ్, షాంఘై సూచీలు సానుకూలంగా ముగిశాయి. జపాన్ మార్కెట్లు పని చేయలేదు. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణిలో ట్రేడయ్యాయి. బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.51,000 కోట్లు పెరిగి, రూ.474.99 లక్షల కోట్ల (5.24 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 84,339.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,273.92 పాయింట్లు) సానుకూలంగా ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకుల మధ్య సాగిన సూచీ ఒక దశలో 84,487.34 పాయింట్ల గరిష్ఠ స్థాయిని, 84,081.25 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 40.28 పాయింట్ల నష్టంతో 84,233.64 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 18.70 పాయింట్ల లాభంతో 25,953.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 26,009.40-25,899.80 పాయింట్ల మధ్య కదలాడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 16 నష్టపోయాయి. టీసీఎస్ 2.51%, ఇన్ఫోసిస్ 1.75%, హెచ్‌సీఎల్ టెక్ 1.34%, ఎటర్నల్ 1.04%, ఐటీసీ 0.98% తగ్గాయి. ఎస్‌బీఐ 3.4%, మారుతీ 1.7%, ఇండిగో 1.06%, ట్రెంట్ 0.86% చొప్పున లాభపడ్డాయి. బీఎస్‌ఈలో 1,913 షేర్లు సానుకూలంగా, 2,316 షేర్లు ప్రతికూలంగా కదలాడాయి. 154 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. 2025 అక్టోబరు-డిసెంబరులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 1.7% వాటా విక్రయించినట్లు ఫ్రాన్స్ ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్ బుధవారం తెలిపింది. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా 2.08 బిలియన్ డాలర్ల (సుమారు రూ.18,700 కోట్ల)ను సమీకరించినట్లు పేర్కొంది. ఏఐ సొల్యూషన్స్ సేవల సంస్థ ఫ్రాక్టల్ అనలిటిక్స్ ఐపీఓ ముగిసేసరికి 2.66 రెట్ల స్పందన లభించింది. కంపెనీ 1,85,79,360 షేర్లను ఆఫర్ చేయగా, 4,94,79,888 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. అర్హులైన సంస్థాగత మదుపర్ల (క్యూఐబీ) విభాగంలో 4.18 రెట్లు, రిటెయిల్ మదుపర్ల విభాగంలో 1.03 రెట్లు, సంస్థాగతేతర మదుపర్ల విభాగంలో 1.06 రెట్ల స్పందన దక్కింది. క్యాన్సర్ చికిత్సలో వినియోగించేందుకు జైడస్ లైఫ్‌సైన్సెస్ రూపొందించిన 'నివోలుమాబ్'కు జనరిక్ బయోసిమిలర్ ఔషధ విక్రయాలను నిలిపివేసింది

## నాకు వాట్సప్ చేయండి

### మాజీల నుంచి 8 వేల ఈ-మెయిల్స్‌పై దీపిందర్ గోయల్

**న్యూఢిల్లీ:** జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ లిమిటెడ్ మాజీ సిబ్బంది నుంచి వచ్చిన అనూహ్య స్పందన తనను ఉద్వేగానికి గురిచేసిందని వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ అన్నారు. ప్రోగ్రామ్ కింద ఆయన మాజీ ఉద్యోగులను మరోసారి సంస్థలోకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటన తర్వాత కొన్ని రోజుల్లోనే 8000 మెయిల్స్ వచ్చాయి. దీనిపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. "గత వారం రోజుల్లో 8000 మెయిల్స్ వచ్చాయి. అందులో నాలుగువేల మంది ఏదోఒక దశలో ఎటర్నల్‌లో భాగమైనవారే. మిగతావారు సంస్థలో పని చేయలేదు కానీ.. ఇప్పుడు భాగం కావాలని అనుకుంటున్నారు. ఈ స్పందనకు కృతజ్ఞతలు. ఇది నేను ఊహించలేదు. వాటిలో నాకు నిజాయతీ, ఉద్వేగాలు కనిపించాయి. ఎన్నోఏళ్ల క్రితం సంస్థను వీడిన వారి గురించి ప్రస్తుత సిబ్బందికి తెలిసే అవకాశం చాలా తక్కువ. అందుకే వాటన్నింటిని చదివి, ఏ రిప్లై ఇవ్వాలో తెలిసిన వ్యక్తిని నేను. అయితే అవి చదవడం నాకు అసాధ్యమే. ప్రతి మెయిల్‌ను పరిశీలిస్తున్నానని, అందుకు సమయం పడుతుందని చెప్పారు. మీరు గతంలో నేరుగా నాతో పనిచేసి ఉన్నవారైతే.. సమాధానం కోసం ఎదురుచూస్తుంటే.. నా నంబర్‌కు వాట్సప్ చేయండి" అని ఎక్స్ వేదికగా గోయల్ పోస్టు పెట్టారు. ఇదిలాఉంటే.. దీపిందర్ గోయల్ తన సీఈఓ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో బ్లింకిట్ సీఈఓగా ఉన్న అల్బీందర్ దిండ్సా బాధ్యతలు చేపట్టారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.15 | ₹ 5.17 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,45,300 | ₹ 1,58,510 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,99,900

## ఫుడ్ డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్..

### స్విగ్గీ, జొమాటో స్టాక్స్‌లో కుదుపు!

**న్యూఢిల్లీ:** వాల్‌మార్ట్‌కు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ మరో కొత్త వెంచర్‌లోకి అడుగుపెట్టబోతోంది. ఇప్పటికే మినిట్స్ పేరుతో క్విక్ కామర్స్ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ సంస్థ.. ఫుడ్ డెలివరీ విభాగంలోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ రంగంలో స్విగ్గీ, జొమాటోలదే హవా. ఫ్లిప్‌కార్ట్ ఎంట్రీ ఇస్తోందన్న వార్తల నేపథ్యంలో ఈ రెండు కంపెనీల షేర్లు గురువారం ప్రభావితమయ్యాయి. ఈ ఏడాది మే-జూన్ మధ్య బెంగళూరులో ప్రయోగాత్మకంగా ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించేందుకు ఫ్లిప్‌కార్ట్ సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'ఎకనామిక్ టైమ్స్' ఓ కథనం ప్రచురించింది. ఈ ఏడాది చివర్లో గానీ, వచ్చే ఏడాదికల్లా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా కంపెనీ ఆలోచన చేస్తోంది. స్విగ్గీ, జొమాటో తరహాలో స్టాండలోన్ ప్లాట్‌ఫామ్‌ను నెలకొల్పాలా? లేదా ప్రభుత్వ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఓఎన్‌డీసీలో బయ్యర్ సైడ్ అప్లికేషన్‌ను ఏర్పాటుచేయాలా? అనే ఆప్షన్లను ప్రస్తుతం పరిశీలిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. దీనిపై ఫ్లిప్‌కార్ట్ అధికారికంగా స్పందించలేదు. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ విభాగంలో కొన్నేళ్లుగా స్విగ్గీ, జొమాటో రాజ్యమేలుతున్నాయి. ఈ రంగంలోకి రావడానికి కొన్ని కంపెనీలు ప్రయత్నించినా అవేవీ పెద్దగా సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో వాల్‌మార్ట్ వంటి పెద్ద సంస్థ అండ ఉన్న ఫ్లిప్‌కార్ట్ ప్రవేశించబోతోందన్న వార్తలు ఈ కంపెనీల షేర్లపై ప్రభావం చూపాయి. జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ షేరు విలువ 2 శాతం మేర పతనమై రూ.291.40 వద్ద కనిష్ఠాన్ని తాకింది. తర్వాత కోలుకుంది. స్విగ్గీ షేరు విలువ కూడా ఓ దశలో 3 శాతానికి పైగా నష్టంతో రూ.328 వద్ద కనిష్ఠాన్ని తాకింది.

## సంతోషంగా లేరా.. స్వచ్ఛందంగా వైదొలగండి

### ఉద్యోగులకు గూగుల్ ఆఫర్

**న్యూఢిల్లీ:** టెక్ దిగ్గజ సంస్థ గూగుల్, తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్ (జీబీఓ) ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ప్యాకేజీలను ప్రకటించింది. కృత్రిమమేధ (ఏఐ) ఆధారిత భవిష్యత్తుకు తమ సిబ్బంది సిద్ధంగా ఉండాలనే కంపెనీ ప్రణాళికలో భాగంగానే ఈ ఆఫర్ ఇచ్చింది. సాంకేతికతలో వస్తున్న మార్పులకు, కంపెనీ ఏఐ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులు మారాలని గూగుల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీఓ) ఫిలిప్ షిండ్లర్ అంతర్గత మెమోలో స్పష్టం చేశారు. 'ఏఐ ఫస్ట్' వ్యాపార సంస్థగా గూగుల్ వేగంగా మారుతోంది. ఇందుకు అనుగుణంగా పనితీరు మార్చుకోని ఉద్యోగులకు ఉద్వాసన పలకడానికి కంపెనీ వెనకాడటం లేదు. కంపెనీలో వేగంగా పనిచేయడాన్ని ఆస్వాదించలేకపోతున్న ఉద్యోగులతో పాటు, వేరే అవకాశాలకు సిద్ధంగా ఉన్న వారు నిష్క్రమణ ప్యాకేజీలు తీసుకోవచ్చని సూచిస్తోంది. సొల్యూషన్స్ బృందాలు, అమ్మకాలు, కార్పొరేట్ డెవలప్‌మెంట్, ఇతర విభాగాల్లోని ఉద్యోగులపై ఈ ప్రభావం ఉండొచ్చు.

## లక్షల కార్లను రీకాల్ చేసిన బీఎండబ్ల్యూ

**న్యూఢిల్లీ:** జర్మనీకి చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ ప్రపంచవ్యాప్తంగా లక్షల కార్లను రీకాల్ చేసింది. ఇంజిన్ స్టార్టర్లలో నెలకొన్న సాంకేతిక సమస్యతో నిప్పు రాజుకొనే ప్రమాదం ఉండటంతో ఈ రీకాల్ చేస్తున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. 2020-2022 మధ్య ఉత్పత్తి చేసిన 16 మోడళ్లలో ఈ సమస్య ఉన్నట్లు ప్రతినిధి తెలిపారు. వివిధ మోడల్స్‌కు చెందిన దాదాపు 5,75,000 వాహనాలపై ఈ ప్రభావం ఉంటుందని అంచనా. ఈ మోడల్ వాహనాల్లో స్టార్టర్ మోటార్ వ్యవస్థలో సాంకేతిక లోపాలు ఉన్నాయని ఉత్పత్తి తనిఖీలు, కస్టమర్ల నుంచి వచ్చిన ఫిర్యాదుల ద్వారా వెల్లడైందని బీఎండబ్ల్యూ పేర్కొంది. ఎక్కువసార్లు స్టార్ట్ చేయడానికి ప్రయత్నిస్తే అందులోని మాగ్నెటిక్ స్విచ్‌లు అరిగిపోవడంతో.. కారు స్టార్ట్ అవడం కూడా కష్టతరం అవుతుందని వెల్లడించింది.

# ఫీజు రెట్టింపైనా హెచ్-1బీ నియామకాలు కొనసాగుతాయ్

## వేతన అంతరం, నిపుణుల కొరత వల్లే




న్యూఢిల్లీ: అమెరికాలో విదేశీ నిపుణులు ఉద్యోగం చేసేందుకు అవసరమైన హెచ్-1బీ కొత్త వీసా రుసుమును లక్ష డాలర్లు (రూ.90 లక్షలకు పైగా) చేసినా, కంపెనీలు తమకు అవసరమైన నిపుణుల నియామకాలను ఆపబోవని తాజా నివేదిక అంచనా వేస్తోంది. వీసా ఫీజును 1.5 - 2 లక్షల డాలర్లు చేసినా కూడా, అత్యున్నత నైపుణ్యం ఉన్న విదేశీ ఉద్యోగుల కోసం కంపెనీలు ముందడుగే వేస్తాయని తెలిపింది. అధునాతన నైపుణ్యాలున్న వారి కొరత అమెరికాలో అధికంగా ఉండడం ఇందుకు కారణమని వివరించింది. ఈ నివేదిక ప్రకారం..అమెరికాలో పుట్టిన ఉద్యోగులతో పోలిస్తే, హెచ్-1బీ వీసాపై అక్కడకు వెళ్లే విదేశీ ఉద్యోగులకు తక్కువ వేతనాలే ఉన్నాయని అమెరికాకు చెందిన నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ రీసెర్చ్ (ఎన్‌బీఈఆర్) నివేదిక తెలిపింది. ఒకటే ప్రాంతం, ఒకే తరహా విద్య, వయసు, లింగం, హోదా ఉన్న అమెరికా ఉద్యోగితో పోలిస్తే సగటు హెచ్-1బీ ఉద్యోగికి 16% తక్కువ వేతనం లభిస్తోంది. హెచ్-1బీ సిబ్బందికి కంపెనీని బట్టి వేతన స్థాయిలు ఉంటున్నాయి. మెటా, యాపిల్ వంటి దిగ్గజ సంస్థలు సగటున 1,50,000 డాలర్ల వార్షిక వేతనాలిస్తుండగా.. ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ వంటి భారతీయ ఐటీ కంపెనీలు 80,000 డాలర్ల వరకే ఇస్తున్నాయి. భారీ స్థాయి అమెరికా టెక్ కంపెనీల్లో మాత్రమే హెచ్-1బీ ఉద్యోగికి, అమెరికాలో జన్మించిన ఉద్యోగికి మధ్య వేతన అంతరం చాలా తక్కువగా ఉంటోంది. మెటా, టెస్లాలో అయితే పెద్దగా అంతరమే లేదని అమెరికా వలస విధానాలపై సలహాలు ఇచ్చే ఆర్థికవేత్త జార్జ్ బోర్జాస్ రూపొందించిన 'హెచ్-1బీ వేజ్ గ్యాప్, వీసా ఫీజ్ అండ్ ఎంప్లాయర్ డిమాండ్' నివేదిక చెబుతోంది. హెచ్-1బీ ఉద్యోగులేమీ పెద్ద కంపెనీల్లో అధిక స్థాయుల్లో కనిపించడం లేదు. అగ్రగామి 25 కంపెనీలకు బయటే వీరిలో 75% మంది పనిచేస్తుండడం గమనార్హం. ఐ-129 డేటా ప్రకారం.. దాదాపు 46,184 కంపెనీలు కనీసం నాలుగేళ్లకు ఒక హెచ్-1బీ ఉద్యోగిని నియమించుకుంటున్నాయి. సగటు ఇలా ఉన్నా.. 75 పర్సంటైల్‌లో ఉన్న కంపెనీలు మాత్రం ముగ్గురిని తీసుకున్నాయి. తక్కువ స్థాయుల్లో హెచ్-1బీ సిబ్బందిని నియమించుకుంటున్న కంపెనీల్లోనూ, అమెరికా పౌరులకు వీరికి మధ్య వేతన అంతరం ఉంటోంది. ఒకే హెచ్-1బీ నిపుణుడిని తీసుకున్న కంపెనీలు కూడా 18.5% తక్కువ వేతనాన్నే ఇస్తున్నాయి. పెద్ద కంపెనీల్లో చాలా తక్కువగా చేరిన హెచ్-1బీ నిపుణులను మినహాయిస్తే.. ఈ వీసాపై వచ్చిన వారిలో చాలా మంది, అమెరికా పౌరుల కంటే తక్కువ జీతానికే పనిచేస్తున్నారు. హెచ్1-బీ సిబ్బందిలో 38.3% మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్లే ఉన్నారు. అగ్రగామి 5 హోదాల్లోనే మూడింట రెండొంతుల మంది పనిచేస్తున్నారు. తొలి 10 హోదాల వాటా 75 శాతంగా ఉంది. ఎందుకంటే అమెరికాలో జన్మించిన సిబ్బంది ఈ అధిక స్థాయి హోదాల వైపునకు వెళ్లడం లేదు. అంటే నైపుణ్యం ఉన్న వ్యక్తుల కొరత ఉంది. హెచ్-1బీ వీసాపై పనిచేసే ఒక ఉద్యోగికి ఇచ్చే వేతనాన్ని, అమెరికా పౌరులకు ఇచ్చే వేతనంతో పోలిస్తే, ఆరేళ్ల వ్యవధిలో సగటున లక్ష డాలర్ల వరకు కంపెనీలు ఆదా చేయొచ్చు. అంటే కొత్త ఫీజు చెల్లించాక కూడా కంపెనీలకు ప్రయోజనమే. అందుకే వీసా ఫీజును 1,50,000-2,00,000 డాలర్లకు పెంచినా కూడా, హెచ్-1బీ నియామకాలు ఆగకపోవచ్చని బోర్జాస్ అంచనా వేస్తున్నారు.




## 'మీ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది'..

### సీఈఓకు ఓ ఐఐటీ విద్యార్థి మెయిల్!

**న్యూఢిల్లీ:** టెక్ సంస్థ లెగిట్ ఏఐ సీఈఓకు అనూహ్య పరిణామం ఎదురైంది. 'మీ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉందంటూ' ఓ ఐఐటీ విద్యార్థి మెయిల్‌లో పేర్కొనడం షాక్‌కు గురిచేసింది. చివరకు సీఈఓ దృష్టిలో పడేందుకే ఆ విద్యార్థి వింత చర్యకు పాల్పడినట్లు తేలింది. దీంతో విద్యార్థి తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. లెగిట్ ఏఐ సీఈఓ హర్షదీప్ రపాల్‌కు.. 'మీ పేరు ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉంది' అంటూ ఓ ఐఐటీ విద్యార్థి నుంచి ఇటీవల మెయిల్ వచ్చింది. తెరచి చూడగా 'హలో హర్షదీప్, మీరు మెయిల్ ఓపెన్ చేయాలని అలా జోక్ చేశాను. నేను ఓ ఐఐటీ విద్యార్థిని. మీ వెబ్‌సైట్ చూశాను. అందులో ఓ అంశం నచ్చింది. దానిపై మాట్లాడాలనుకుంటున్నా. నా రెజ్యూమె పంపించాను. చూడగలరు' అని అందులో పేర్కొన్నాడు. కేవలం తన దృష్టిలో పడేందుకు విద్యార్థి చేసిన పద్ధతిపై హర్షదీప్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ తరహా కామెడీ మెయిల్‌లను వ్యాపారవేత్తలు పట్టించుకోరని అన్నారు. అటువంటివి కాలేజీ ప్రాజెక్టుల్లో పనిచేయవచ్చేమో కానీ.. వాస్తవిక ప్రపంచంలో కాదన్నారు. నిరాశలో ఉన్న కొందరు ఇలా ప్రయత్నిస్తారని, అయినప్పటికీ ఈ విధానం పనిచేయదంటూ చురకలు అంటించారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండే విద్యార్థులు హుందాగా వ్యవహరిస్తూ తమ నైపుణ్యాలను తెలియజేయాలని సూచించారు.

## ఎప్‌స్టీన్‌ను నియమించుకోలేదు


### : గేట్స్ ఫౌండేషన్



**వాషింగ్టన్:** జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల అమెరికా ప్రభుత్వం విడుదల చేసిన ఫైళ్లలో ఎప్‌స్టీన్, దాతృత్వ సంస్థ గేట్స్ ఫౌండేషన్ సిబ్బంది మధ్య సంభాషణ జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఫౌండేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. తాము అతడిని నియమించుకోలేదని, ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదని వెల్లడించింది. "ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలను సమకూరుస్తానని ఎప్‌స్టీన్ చెప్పడంతో ఫౌండేషన్ సిబ్బంది కొందరు అతడితో సంభాషణలు జరిపారు. అయితే తర్వాత దీనిపై ముందుకువెళ్లలేదు. ఎలాంటి నిధి ఏర్పాటు చేయలేదు. విషయం ఏదైనా సిబ్బంది అతడితో మాట్లాడటంపై చింతిస్తున్నాం" అని తన ప్రకటనలో పేర్కొంది. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌మిలిందా 2000 సంవత్సరంలో బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపడుతోంది. దీనికి బిల్‌గేట్స్ ఛైర్మన్‌గా ఉన్నారు. కాగా.. ఇటీవల అమెరికా ప్రభుత్వం 30 లక్షల 'ఎప్‌స్టీన్' పేజీలను బయటపెట్టింది. వీటితోపాటు 2,000 వీడియోలు, 1,80,000 ఫొటోలనూ విడుదల చేసింది. జైల్లో చనిపోయిన మిలియనీర్ ఫైనాన్షియర్ ఎప్‌స్టీన్ ఆధ్వర్యంలో మైనరు బాలికలపై జరిగిన లైంగిక వేధింపులకు సంబంధించిన వివరాలు అందులో ఉన్నాయి. ఈ విషయంలో ఆయన ట్రంప్, క్లింటన్, ఎలాన్ మస్క్, ఆండ్రూలతో జరిపిన సంభాషణలు ఉన్నాయి.

## వెనెజువెలా చమురు అనుకూలమేనా?

### ఆ దేశం నుంచి మరింత చమురు!





**న్యూఢిల్లీ:** అమెరికా, వెనెజువెలా నుంచి ముడిచమురు కొనుగోళ్లు పెంచడాన్ని పరిశీలించాల్సిం దిగా ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వరంగ రిఫైనరీ సంస్థలను ప్రభుత్వం కోరింది. తమతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా రష్యా చమురు కొనుగోలు చేయడాన్ని భారత్ నిలిపివేయనుందని అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, టెండర్ల ద్వారా స్పాట్ మార్కెట్ నుంచి చమురు కొనుగోలు చేసే సమయంలో అమెరికా గ్రేడ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం కోరినట్లు రిఫైనరీ వర్గాలు తెలిపాయి. వెనెజువెలా ముడిచమురు విషయంలోనూ ప్రభుత్వం ఇటువంటి సూచనే చేసినట్లు వెల్లడించాయి. రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇంధన భద్రతకు ప్రాధాన్యమిస్తామని, దేశ అవసరాలకు అనుగుణంగా అవకాశం ఉన్న చోట కొనుగోలు చేస్తామనే మనదేశం వెల్లడించింది. అమెరికా, వెనెజువెలా చమురు కొనుగోళ్ల విషయంలో భారత రిఫైనరీలకు పరిమితులు ఉన్నాయి. అమెరికా చమురు గ్రేడ్‌లలో తక్కువ గంధకం (సల్ఫర్) ఉంటుంది. అయితే భారత రిఫైనరీలు తమ యూనిట్లను మధ్యరకం చమురును శుద్ధి చేసేందుకు వీలుగా ఏర్పాటు చేశాయి. అందువల్ల అమెరికా చమురు ఎంతవరకు సరిపోతుందో చూడాల్సిందే. దీంతోపాటు చమురు రవాణా ఖర్చులూ అధికమవుతాయి. పశ్చిమ ఆఫ్రికా, కజకిస్థాన్ నుంచి అయితే ఖర్చు తగ్గుతుంది. వెనెజువెలా ముడిచమురు నిల్వలను విక్రయించడంపై అమెరికా దృష్టి పెట్టింది. మనదేశం నుంచి ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం రిఫైనరీలు ఇటీవల 4 మిలియన్ బ్యారెళ్ల వెనెజువెలా ముడిచమురును దిగుమతి చేసుకున్నాయని సమాచారం.

## వాణిజ్య ఒప్పందం అమలుకు అమెరికా-భారత్‌లు కలిసిపనిచేస్తున్నాయి

గురించి రణ్‌ధీర్ జైస్వాల్‌ను విలేకరులు ప్రశ్నించారు. "ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన ఇరుపక్షాల మధ్య పరస్పర అవగాహనకు నిదర్శనం. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాల కోసం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాలు ఫిబ్రవరి 7న ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. భారత్, అమెరికా ఇప్పుడు ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడానికి, మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి. యూఎస్ ఫ్యాక్ట్ షీట్‌లోని సవరణలు ఇరుదేశాల ఉమ్మడి ప్రకటనలో ఉన్న పరస్పర అవగాహనలను ప్రతిబింబిస్తాయి." అని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఈ నేపథ్యంలో కీలక అంశాలతో కూడిన ఫ్యాక్ట్ షీట్‌ను శ్వేతసౌధం సోమవారం రిలీజ్ చేసింది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే దానిలో ఇబ్బందికర అంశాల్లో మార్పులు చేపట్టింది. భారత ప్రభుత్వం కొన్ని పప్పు ధాన్యాలపై సుంకాలను తగ్గిస్తుందంటూ తొలుత పేర్కొన్న యూఎస్ ఆ తర్వాత ఆ లైన్‌ను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పు ధాన్యాలను తీసేసింది. అలాగే 500 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లకు 'భారత్ కట్టుబడి ఉంది' అన్న పదాన్ని 'కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ఉంది' అన్నట్లు మార్చేసింది. కాగా, భారత్‌కు అమెరికా ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మన దేశం తొలి నుంచి ఒప్పుకోవడం లేదు.

# మున్సిపల్ పీఠం ఎవరికో దక్కేనో?



## మూడు పార్టీల మధ్య హోరాహోరీ పోరు

- మెజారిటీ లేకపోతే కూటమి అనివార్యమా?
- ఓటర్ల ఆశీర్వాదం ఎవరిని వరించనుంది?
- గెలుపుపై అందరూ ధీమా
- నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(జనంసాక్షి) :** వేములవాడ మున్సిపల్ పీఠం ఏ పార్టీ దక్కించుకుంటుందోనన్న ఉత్కంఠ నేడు తెర పడనుంది. మూడు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ ఎవరికివారే మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటామని ఆయా పార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.అయితే పోలింగ్ సరళి ఇందుకు భిన్నంగా కొనసాగడంతో అనేక వార్డుల్లో ఫలితాలు ఊహించిన దానికంటే మరో రకంగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు చర్చ కొనసాగుతుంది. వేములవాడ మున్సిపల్లో 28 కౌన్సిలర్ స్థానాలు ఉండగా 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.15 స్థానాలు కైవసం చేసుకున్న పార్టీ మాత్రమే మున్సిపల్ పై జెండా ఎగుర వేయునుంది. గతంలో నగర పంచాయితీగా వున్న క్రమంలో భాజపా అధికారంలోకి రాగా,మున్సిపల్ గా అప్ గ్రేడ్ అయిన క్రమంలో బిఆరెఎస్ జెండా ఎగురవేసింది.ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం మాత్రమే గెలిచింది. ప్రస్తుత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నీ తానై అభ్యర్థుల గెలుపు బాధ్యతలు భుజాన వేసుకున్నారు.అయన వేములవాడలో చేస్తున్న అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ గడప గడపకు ప్రచారం చేపట్టారు. బిజెపి,బిఆరెఎస్ కూడ గడప గడప ప్రచారాలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడుతూ తమకు అవకాశం ఇస్తే నేరుగా కేంద్రం నుండి నిధులు తెచ్చి వేములవాడను అభివృద్ధి చేస్తానని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. బిఆరెఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెటి లను అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం వద్ద రూపాయి లేదని స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి చెపుతుండగా కాంగ్రెస్ అభివృద్ధి ఎలా చేస్తుంది ఓటర్లు ఒక్కసారి ఆలోచించాలన్నారు.మూడు ప్రధాన పార్టీలు స్ట్రీట్ కార్నర్ సమావేశాలు,ఇంటి ఇంటికి ప్రచారం చేసిన ఏపార్టీ అభ్యర్థులను ఓటర్లు ఆశీర్వదిస్తారో చూడాలి మరి. మూడు పార్టీల నాయకులు,పోటీ చేసిన అభ్యర్థులు మాత్రం గెలుపుపై ఎవరి లెక్కలు వారు వేసుకుంటూ విజయం తమనే వరిస్తుందని దిమా వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పై జెండా ఎగురా వేయాలంటే 15 స్థానాలు ఒక పార్టీ గెలుపొందాలి. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో జెండా ఎగురా వేయడానికి మెజారిటీ స్థానాలు ఏ పార్టీకి వచ్చే పరిస్థితి లేదని ప్రజలు చర్చించుకుంటు న్నారు. మూడు పార్టీలకు పీఠం కైవసం చేసుకుందుకు మెజారిటీ స్థానలు రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందని ప్రజలలో చర్చ మొదలైంది.ఓ రెండు పార్టీలు జత కట్టి మున్సిపల్ పై పాగా వేస్తారన్న ఊహగానాలు జోరు అందుకున్నాయి. ఏది ఏమైనా ఫలితాలు వెలువడితే కానీ పీఠం ఎవరికి దక్కుతుందో అన్న ఉత్కంఠకు తెరపడ నుంది. నేటి మధ్యాన్నం ఫలితాలు వచ్చేవరకు వరకు వేచి చూడాలి.

## సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

- పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి
- ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి);** మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్‌లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు.జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్‌చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఇట్టి టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి ఉన్నారు.

### జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్-2025 2వ ఎడిషన్‌ను

## ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్-2025 టోర్నమెంట్ల్ 2వ ఎడిషన్ గురువారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డిఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, మెప్మా పిడి , కోచ్,లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



### అత్యాచారం కేసులో నిందితుడికి

## 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**గోదావరిఖని, జనంసాక్షి :** కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 85/2021 కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15,000 జరిమానా విధిస్తూ ప్రిన్సిపాల్ జిల్లా, సెషన్స్ కోర్టు, పెద్దపల్లి న్యాయమూర్తి కె. సునీత విచారించి తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడు కొర్లపాటి అరుణ్ (తండ్రి: దేవదాస్, వయస్సు: 29 సంవత్సరాలు), క్రిస్టియన్,మంచిర్యాల జిల్లా నస్పూర్ సీసీసీ ప్రాంతానికి చెందినవాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ. ఏ. వెంకటేశ్వర్లు,అప్పటి సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి (ప్రస్తుతం గోదావరిఖని వన్ టౌన్) ఈ కేసును భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 376, 417, 420 కింద నమోదు చేశారు.
ప్రస్తుతం కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.ఎస్. వెంకటేశ్, లైజన్ ఆఫీసర్ పి.కోటేశ్వర్ రావు (హెచ్‌సీ2465), కోర్టు డ్యూటీ ఆఫీసర్ పి. శ్రీనివాస్ (హెచ్‌సీ204) కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. ప్రాసిక్యూషన్ తరపున ప్రధాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డోంకెన రవి వాదనలు వినిపించారు. నిందితునికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన ప్రాసిక్యూషన్, పోలీస్ సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత



- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు
- అనధికారుల ప్రవేశానికి 100 మీటర్ల నుంచే నిషేధం
- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం
- ప్రజలు సహకరించి శాంతిభద్రతలు కాపాడండి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతలు ఏర్పాటు చేశామని నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు మోహరించామని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడు స్థాయిల భద్రతా వలయాలు ఏర్పాటు చేశామని, కేంద్రానికి 100 మీటర్ల దూరం నుంచే అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించామని సీపీ వివరించారు. మొదటి గేట్ వద్ద కేవలం పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు, విధుల్లో ఉన్న సిబ్బందికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. రెండవ గేట్ ద్వారా అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ప్రవేశం కల్పించామని, వీరు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు చూపించాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల వైపు వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు దారి మళ్లింపు చర్యలు చేపట్టామని, జగిత్యాల-కరీంనగర్ మార్గంలో ప్రయాణికులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. కేంద్రానికి వచ్చే వాహనాలకు నిర్ణీత దూరంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించామని, రోడ్లపై యథేచ్ఛగా వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రం బయట గుంపులు ఏర్పడకుండా పుషింగ్ పార్టీలను రంగంలోకి దించామని, నగర వ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతలు పర్యవేక్షిస్తు న్నామని సీపీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో అందరూ సహకరించాలని, సంబరాలు లేదా నిరసనల పేరిట శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విజయోత్సవ ర్యాలీలకు పూర్తిగా అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## పక్కా మా అభ్యర్థే గెలుస్తాడు

- సిరిసిల్ల మున్సిపల్ పోరులో ఎవరి అంచనాలు వారివే
- అభ్యర్థుల భవిష్యత్తు బ్యాలెట్ పెట్టెలో భద్రం
- నేడే తేలనున్న భవితవ్యం
- ఆసక్తికరంగా సిరిసిల్ల రాజకీయాలు.



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా బుధవారంతో ముగిశాయి. 39 వార్డులో 178 అభ్యర్థుల భవిష్యత్తు నేటితో తేలనుంది. అన్ని వార్డుల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా గెలుపు ఓటమిపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. మరోవైపు పోలింగ్ నేపద్యంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. అంది వచ్చిన టెక్నాలజీని ఆసరాగా చేసుకొని 30వ వార్డులో ఓ అభ్యర్థి ఫోన్ పే ద్వారా డబ్బులు పంచుతున్నాడంటూ బయటకు పొక్కడంతో ప్రత్యర్థులతో గొడవ జరిగింది. పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎక్కడికక్కడ గెలుపు ఓటములపై తీవ్రంగా చర్చ నడుస్తోంది. పోలింగ్ సిరిసిల్లలో 77.55% జరిగింది. ఓట్ల కోసం అభ్యర్థులు ప్రాయాస పడుతూ నోట్ల వరద పారించినట్లు ప్రచారం జరుగుతుంది. ఒక్కో ఓటు రేటు ఐదువేల నుంచి పదివేల వరకు పలికినట్లు తెలుస్తోంది.ఓటర్లు అభ్యర్థుల ఇండ్ల వద్ద డబ్బుల కోసం క్యూ కట్టారు. పార్టీలతో సంబంధం లేకుండా డబ్బులు వచ్చిన కాడికి అందుకున్నారు. ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం మందు, మాంసం విచ్చలవిడిగా పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. దీనిని బట్టి అభ్యర్థులు ఎవరి ఊహగానాలు వారే ఊహించుకుంటూ అంచనాలు వేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరికి సిరిసిల్ల మున్సిపల్ పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

### స్ట్రాంగ్ రూమును పరిశీలించిన ఎసిపి గజ్జి కృష్ణ

**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(జనంసాక్షి) :** ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 15 వార్డులకు గాను పోలింగ్ అయిన ఓట్ల డబ్బాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచగా, స్ట్రాంగ్ రూమును గురువారం పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సందర్శించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. నేడు జరిగే కౌంటింగ్‌కు, భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్‌కు సూచించారు. కౌంటింగ్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి కౌంటింగ్‌కు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏసిపి గజకృష్ణ సూచించారు. ఏసిపి గజ్జి కృష్ణ వెంట సిఐలు సుబ్బారెడ్డి రాజకుమార్ అనిల్ కుమార్ ఎస్సైలు చంద్రకుమార్ లక్ష్మణ రావుతో పాటు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన రథం ప్రారంభం

- జెండా ఊపిప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- బాల్యం అమూల్యం.. వివాహాలు పిల్లల భవిష్యత్తు దెబ్బతీస్తాయి
- ప్రజలందరూ బాధ్యతగా కృషి చేయాలి
- స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనం సాక్షి);** బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ, 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్' సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక -మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడంతో జీవితాంతం ఎన్నో సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభు త్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించా రు. కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి, కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో-ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభాలత పాల్గొన్నారు.

## బీజేపీ, బిఆర్ఎస్‌లది ఫెవికల్ బంధం

- కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ఆరోపణలు
- మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సరళిపై గురువారం సమీక్ష సమావేశాని పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యర్యంలో వేములవాడ లోని ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలనీ ప్రతి ఒక్కరు బాగా పని చేశారన్నారు. బీజేపీ,బిఆర్ఎస్ లది ఫెవికల్ బంధమని,వారు కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ఆరోపణలు ఎన్ని చేసిన మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రజలు సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూ ఎన్నికల్లో ఓట్లు అభ్యర్థించమన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకా బలోపేతం కోసం ప్రతి నాయకుడు,కార్యకర్తలు కృషి చేస్తున్నరన్నారు.
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పలు వార్డులలో తిరిగినప్పుడు చాలా సమస్యలు అలానే ఉన్నాయని, గత పాలకులు వేములవాడలోని ప్రతి వార్డులో సమస్యలను గాలికి వదిలేశారన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న వేములవాడను మరింత అబివృద్ధి చేస్తమన్నారు.అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.కష్టపడితే ప్రజలు తప్పకుండా గుర్తిస్తారని,బీజేపీ బిఆర్ఎస్ పార్టల వారు ఓడిపోతున్నారని బయపడి గిచ్చి కయ్యం పెట్టుకోవాలని చూశారన్నారు. మనం రెండు సంవత్సరాలలో వేములవాడలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ముందుకు పోయమన్నారు.గత పాలకులు ఎమ్మెల్యే పదవిని వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారు,కానీ నేను దానిని ప్రజల కోసం ఉపయోగిస్తున్నా నన్నారు. ప్రజలు మనం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి మన వెంట నడిచారని,ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయనికి కట్టుబడి ఉండాలన్నారు. కౌన్సిలర్ అభ్యర్థులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజ సేవ చేయాలని,మీరు మి వార్డులో ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేద్దమన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికలలో టికెట్ ఆశించి రాని వారికి నేను అండగా ఉంటానని వారికి అయన భరోసా యిచ్చారు.భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగినా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోశీడి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,28 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, బిఎల్ఏలు, ఎన్రోలర్ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా జాడేది



- యాసంగి సీజన్ సగం గడిచినా పెట్టుబడి సాయం రాలేదు
- సాగు భూములకు మాత్రమే విడుదల చేస్తామన్న మంత్రి
- అందరికి వేస్తారా.. ఎకరాల పరిమితి పెడతారా?
- నిధుల కోతతో రైతుల ఆందోళన

**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** రైతు భరోసా కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. యాసంగి సీజన్ సగం గడిచినా పెట్టుబడి సాయం అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగు భూములకే.. రైతు భరోసా కింద వానాకాలం సీజన్లో రూ.9 వేల కోట్లు విడుదల చేశారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. అయితే అప్పుడు ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల కోసం త్వరగా నిధులు విడుదల చేసిందనే ఆరోపణలు వచ్చాయి. కోర్టు కేసులతో ఎన్నికలు ఆలస్యం అయ్యాయి. యాసంగి సీజన్లో సాగు భూములకు మాత్రమే రైతు భరోసా విడుదల చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. దీంతో నిధుల్లో కోత పడనుంది. పత్తి, పసుపు, చెరుకు వంటి పంటలు ఏడాదికి ఒకసారి మాత్రమే సాగు చేస్తారు. అలాగే యాసంగిలో నీటి వసతి లేని ప్రాంతాల్లో పంటలు వేయరు. దీంతో రైతు భరోసా నిధుల్లో భారీగా కోత పడనుంది.

**అందరికి వేస్తారా..**

కాంగ్రెస్ అధకారంలోకి వచ్చాక తొలిసారి నాలుగు ఎకరాల్లో రైతులకు మాత్రమే రైతు భరోసా జమ చేశారు. ఒక సీజన్లో మొత్తానికే వేయలేదు. వానాకాలం సీజన్లో మాత్రమే అందరు రైతులకు నిధులు జమ చేశారు. దీంతో ఇప్పుడు కూడా రైతు భరోసా వేస్తారా.. లేదా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వేస్తే అందరికి వేస్తారా.. లేక ఎకరాల పరిమితి పెడతారా అని చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఎకరాకు ప్రతి సీజన్లో రూ.6 వేలు అందిస్తున్న విషయం తెలిసిందే. పంటల సాగు సమయంలో పెట్టుబడి కోసం వీటిని అందిస్తుంది. బీఆర్ఎస్ హయాంలో ఎకరాకు రూ.4 వేలతో రైతు బంధు పథకాన్ని ప్రారంభించారు. అనంతర రూ.5 వేలకు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలిసీజన్లో రైతు బంధు రూ.5 వేల చొప్పున వేసింది. తర్వాత సీజన్లో రైతు బంధు జమ చేయలేదు. గత యాసంగి సీజన్లో రైతు భరోసాగా పేరు మార్చి ఎకరాకు రూ.6 వేలు అందించడం ప్రారంభించింది. అయితే ప్రస్తుత సీజన్కు సంబంధించిన డబ్బులు ఇంకా జమకాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# శేరిలింగంపల్లిలో హైడ్రా మరో ముందడుగు

## 2 వేల 2 వందలకోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

- 11 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- మొండికుంటను కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్
- చెరువు చుట్టూ ఆక్రమణల తొలగింపు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు చేరువలో హైడ్రా గురువారం భారీ ఆపరేషన్‌ను నిర్వహించింది. వందలాది తాత్కాలిక షెడ్డులను, పదుల సంఖ్యలో ఉన్న కిరాణా షాపులను తొలగించింది. ఈ క్రమంలోనే మొండి కుంట ఆక్రమణలను పూర్తిగా తొలగించిన హైడ్రా చెరువుచుట్టూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేసింది. చెరువుతోపాటు పక్కనేవున్న ప్రభుత్వ భూమి ఆక్రమణలు తొలగించి దాదాపు 11 ఎకరాల అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ ప్రస్తుత రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రకారం 2 వేల 200 కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలో గురువారం ఈ మేజర్ ఆపరేషన్ కార్యక్రమాన్ని హైడ్రా అత్యంత పకడ్బందీగా నిర్వహించింది. సర్వే నంబరు 53లోని మొండికుంటతో పాటు సర్వే నంబరు 55 లోని ప్రభుత్వ భూమి ఎకరాలకొద్దీ ఆక్రమణలకు గురి అవుతోందని స్థానికులు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు హైడ్రా ప్రజావాణిలో తగిన ఆధారాలతో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలమేరకు రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతోకలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణను చేపట్టిన విషయం విధితమే. దాదాపు 11 ఎకరాలు కబ్జాకు గురైనట్టు ఈ సందర్భంగా హైడ్రా అధికారులు గుర్తించారు. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో ఆలయాన్ని హద్దుగా చూపించి కబ్జాదారులు ఆక్రమణలకు పాల్పడినట్టు అధికారులు నిర్ధారించారు. ఆలయం హద్దుగా పలు షాపులు, మెకానిక్ షెడ్డులు, ఐరన్ స్టీల్ షాపు ఇలా పలు రకాల షెడ్డులు వేసి వ్యాపారాలు చేస్తున్నట్టు గుర్తించారు. 30కి పైగా ఉన్న షాపుల ద్వారా నెలకు లక్షల్లో అద్దెలు వసూలు చేస్తున్న విషయాన్ని వారు పసిగట్టారు.



**"సమావేశపరిచి... ముందస్తు సమాచారం ఇచ్చి మరీ..."**

మొండికుంటతోపాటు అక్కడ ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై జనవరి 31న హైడ్రా విచారణ కూడా చేపట్టింది. రెవెన్యూ అధికారులతో కలిసి కబ్జాలకు పాల్పడిన వారుకూడా ఈ సమవేశంలో పాల్గొనడం జరిగింది. వారి సమక్షంలోనే ఆక్రమణలు జరిగినట్టు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఎన్.ఆర్.ఎస్.సి శాటిలైట్ చిత్రాలనుకూడా పరిశీలించి వాటిని పరిగణలోకి తీసుకొని మొత్తానికి ఆక్రమణలు జరిగినట్టు రూఢీ చేసుకున్నారు. ఇదే విషయాన్ని కబ్జాదారులకుసైతం తెలియజేశారు. వారికి కొంత సమయాన్ని ఇచ్చి గురువారం హైడ్రా ఆక్రమణలను తొలగించే పనిని చేపట్టింది. వందల సంఖ్యలో ఉన్న తాత్కాలిక షెడ్డులను భారీ బందోబస్తు మధ్య హైడ్రా తొలగించింది. ఈ ఆక్రమణలు తొలగించిన సందర్భంలో అక్కడ స్థానికులు పెద్ద మొత్తంలో వచ్చి హైడ్రా చర్యలను అభినందించారు. మొండికుంట చెరువును కాపాడినందుకు అక్కడ స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించిన చోట తిరిగి కబ్జాలు జరగకూడదంటే అదే స్థలంలో పార్కులను అభివృద్ధి చేయాలని స్థానికులు ఈ సందర్భంగా హైడ్రా అధికారులను కోరారు. దీంతోపాటు చెరువును కూడా అభివృద్ధి చేసి సుందరీకరించాలని అభ్యర్థించడం గమనార్హం.



# ఆర్ఎంసిలో క్యాంపు రాజకీయాలు




బీఆర్ఎస్ అభ్యర్థులు క్యాంపుకు తరలిస్తున్న దృశ్యం

- హైదరాబాద్‌కు తరలిన టిఆర్ఎస్ అభ్యర్థులు..?
- మాజీ ఎమ్మెల్యే చందర్ సారథ్యంలో ఏర్పాట్లు
- ఫలితాల దృష్ట్యా ముందస్తు వ్యూహం
- మెజారిటీ రాకపోతే ఏమవుతుందన్న ఆసక్తి

**గోదావరిఖని, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ (ఆర్ఎంసి) ఓట్ల లెక్కింపు ముందురోజు రాజకీయ వాతావరణం హీటెక్కింది. బీఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు క్యాంపు రాజకీయాలకు సిద్ధమయ్యారు. గురువారం రాత్రి గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీలక్ష్మి గార్డెన్ వద్ద ఒక్కొక్కరుగా చేరుకున్నారు. మహిళా అభ్యర్థులు కుటుంబ సభ్యులతో కలిసి రావడం గమనార్హం. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులతో స్వల్ప చర్చల అనంతరం అభ్యర్థులను ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పర్యవేక్షణలో రెండు ప్రైవేటు బస్సులు సిద్ధం చేశారు. రాత్రి వేళల్లోనే అభ్యర్థులను హైదరాబాద్‌కు తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కౌంటింగ్ అనంతరం ఫలితాల దృష్ట్యా అవసరమైన వ్యూహరచన కోసం ఈ చర్యలు చేపట్టినట్లు భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఏర్పడే రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులను ఒకేచోట ఉంచాలనే ఉద్దేశంతో క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. మెజారిటీ స్పష్టంగా రాకపోతే ఏర్పడే పరిస్థితులకు ముందస్తు వ్యూహంగా ఈ చర్యలు తీసుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కౌంటింగ్ ప్రారంభానికి ముందురోజే అభ్యర్థుల తరలింపు చర్చనీయాంశమైంది. ఇతర పార్టీల్లోనూ ఇలాంటి చర్యలు ఉంటాయా అన్నదానిపై ఆసక్తి నెలకొంది. రేపటి ఫలితాలతో రామగుండం మున్సిపల్ పాలనపై స్పష్టత రానుంది.

# రంగస్థల నటుడు జేఎస్ కన్నుమూత



**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, మాజీ సింగరేణి ఉద్యోగి, జెఎస్ గా చిరపరిచితులైన జల్లారం సత్యనారాయణ(81) గురువారం ఉదయం స్థానిక మార్కండేయ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, స్థానిక కళాకారులు, పలు కళాసంఘాల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, కనకం రమణయ్య, చంద్రపాల్, మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్, మేజిక్ హరి, దామెర రాజేష్ తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నటుడిగా కళా రంగంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటన్నారు.

# 60ఏళ్ల వృద్ధురాలిపై యువకుడి లైంగిక దాడి

**మర్రిగూడ,ఫిబ్రవరి12 (జనం సాక్షి) :** కామంతో పూర్తిగా కళ్లు మూసుకుపోయిన యువకుడు ఒంటరిగా నివరిస్తున్న 60ఏళ్ల వృద్ధురాలిపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో చోటుచేసుకుంది. సరం పేట గ్రామానికి చెందిన60ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన దామెర శివ(23) అనే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండల పరిధిలోని సరంపేట గ్రామంలో 60ఏళ్ల వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. కుమారులు బతుకు తెరువు కోసం హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. వృద్ధురాలిపై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి వెళ్లి నోట్లో గుడ్డలు కుక్కి కేకలు వేయకుండా లైంగిక దాడికి పాల్పడ్డాడు. గురువారం వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదుతో మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణ రెడ్డి కేసు నమోదు చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు.

# యువకుడు అదృశ్యం

## కనిపిస్తే సమాచారం ఇవ్వండి.

## ఎస్సై చంద్ర కుమార్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(జనంసాక్షి) ::** మండలంలోని కదంబ పూర్ గ్రామానికి చెందిన కోడం రాజేష్ వయస్సు, 32 సంవత్సరములు అనే యువకుడు బోలోరే వాహనం డ్రైవర్ గా విధులు నిర్వహిస్తాడు. ఈనెల 5,న ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషములకు ఇంటిలో నుండి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాకపోవడంతో, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. పై ఫోటోలోని యువకుడు కనిపిస్తే సుల్తానాబాద్ ఎస్సై సెల్ నెంబర్ 871265 6511. లేదా 8712656510.కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, విధానాలతో

# కార్మికులను బానిసలుగా మార్చొద్దు

**ఆందోజు రవీంద్ర చారి**




**హయత్ నగర్, ఫిబ్రవరి 12 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష కార్మిక సంఘాల పిలుపుమేరకు నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఏఐటీయూసీ అర్బన్ రంగారెడ్డి జిల్లా, సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సమితిల ఆధ్వర్యం లో ఏఐటీయూసీ ఎల్బీనగర్ అధ్యక్షుడు బోయపల్లి రాములు గౌడ్ అధ్యక్షతన ఎల్బీనగర్ చౌరస్తాలో సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు హాజరయ్యారు. చాకలి ఐలమ్మ చౌరస్తా నుండి ఎల్బీనగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పోలీసులు నాయకులను అరెస్టు చేసి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ కార్మిక లోకం సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నియంతృత్వ ధోరణితో కేవలం 4 లేబర్ కోడ్ లుగా మార్చడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ లేబర్ కోడ్ ల వలన ఉద్యోగ భద్రత కోల్పోవడమే కాకుండా, పని గంటలు పెరగడం, యూనియన్ హక్కులు హరించబడటం, కార్మికుల సామాజిక భద్రత దెబ్బతినే ప్రమాదం ఉందని వారు అన్నారు.

ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, కార్పొరేట్ అనుకూల విధానాలతో కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నె సుజాత, మనసురాబాద్ డివిజన్ కార్యదర్శి కందుల సుధాకర్, మున్సిపల్ కార్మిక సంఘం ఎల్ బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి మద్దిలేటి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు హయత్ నగర్ మండల కార్యదర్శి కొప్పుల సరిత, డిహెచ్ పి ఎస్ ఎల్ బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వాయి సురేందర్, గూని శోభ, ఏఐటీయూసీ నాయకులు, సీపీఐ కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా, ఎగురవేస్తాం

**పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 12(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే విజయ రమణారావు గురువారం, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పార్టీ అభ్యర్థులు,నాయకులతో కలిసి సమీక్షించారు. నేడు జరిగే కౌంటింగ్ సందర్భంగా తీసుకునే జాగ్రత్తల పై ఎమ్మెల్యే విజయ రమణారావు కార్యకర్తలకు పలు కీలక, సూచనలు సలహాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ లోని 15 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దాదాపు 20 రోజులుగా పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఇన్చార్జులకు ఎమ్మెల్యే విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లోనూ సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి మరింతగా ప్రజల మన్నలను పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ఓదెల ఆలయ చైర్మన్ చికట్ల మొండన్న, ఉట్ల వర ప్రసాద్,సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, ఐల రమేష్ వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కౌన్సిలర్ అభ్యర్థులు సర్పంచ్ లు,ఎన్నికల ఇంచార్జులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోర్డింగ్ పనుల్లో

# కరెంట్ షాక్

**ఒకరి మృతి, మరొకరికి గాయాలు**

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** సికింద్రాబాద్ కార్ఖాన పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లోని వివరాలు ఇలా ఉన్నాయి. నల్లకుంట కు చెందిన ఎం.రవి(40) హోర్డింగ్ లు భిగించే పనులు చేస్తుంటాడు. ఎక్కడ పనిఉంటే అక్కడికి వెళ్ళి పనులు చేసే రవిని గురువారం రాజు అనే సూపర్ వైజర్ పని ఉందని తీసుకెళ్ళాడు. ఈక్రమంలో బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఓ హోర్డింగ్ ను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదావశాత్తు కరెంట్ తీగ తగలడంతో ఒక్కసారిగా రవి పై నుంచి కింద పడ్డాడు. మరో వ్యక్తిసోమన్నకు గాయాలు అయ్యాయి.వెంటనే వీరిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రవి చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కాగా పనిచేసే ప్రదేశంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేపించడం వలన తన భర్త రవి చనిపోయాడని, ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భార్య సునిత పోలీసులను అభ్యర్థించింది. కాగా మృతుడి కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ కుటుంబసభ్యులు,బంధువులు గాంధీ మార్చురీ వద్ద ఆందోళన నిర్వహించారు. కరెంట్ షాక్ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధికి అండగా.. భద్రతకు భరోసాగా

# సైబరాబాద్ పోలీసులు

- 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా
- కమ్యూనిటీ పోలీసింగ్‌తో ప్రజలతో మమేకం
- ఆధునిక సాంకేతికతతో దేశవ్యాప్త ఆదర్శం
- సామాజిక సేవా కార్యక్రమాలతో పండుగ వాతావరణం

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి సమగ్ర అభివృద్ధికి అండగా, శాంతిభద్రతల పరిరక్షణకు భరోసాగా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ పేర్కొన్నారు. గురువారం కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 2003లో స్థాపించిన సైబరాబాద్ కమిషనరేట్ దినదినాభివృద్ధి చెందుతూ, వేగవంతమైన పట్టణీకరణ ప్రాంతానికి సేవలందిస్తూ ప్రముఖ అర్బన్ పోలీసింగ్ వ్యవస్థగా నిలిచిందని సిపి రమేష్ అన్నారు. తొలి కమిషనర్ ఎం. మహేందర్ రెడ్డి నుంచి ఇప్పటివరకు అధికారులు, సిబ్బంది ఉద్యోగ ధర్మం, జవాబుదారీతనం, అంకితభావం, త్యాగాలతో ఈ ప్రస్థానం సాగిందని కొనియాడారు.

సాంకేతికతను వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌లో దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తు, ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల్లో ఆదర్శంగా నిలిచామని చెప్పారు. ఈ ప్రొఫెషనల్ నైపుణ్యాలకు అనేక జాతీయ పురస్కారాలు లభించాయని గుర్తు చేశారు.



సైబరాబాద్ ప్రాంతం దేశ జీడీపీకి గణనీయంగా దోహదపడుతోందని, ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా, బయోటెక్, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ రంగాల వృద్ధికి పోలీసులు అందించే భద్రత పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు ప్రస్తుత సవాళ్లుగా మారాయని, వలస కార్మికుల భద్రత, సంక్షేమం పోలీసుల బాధ్యత అని పేర్కొన్నారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ కనెక్ట్ ద్వారా ప్రజల విశ్వాసం గెలుచుకోవాలని, అన్ని వర్గాలకు తోడుగా ఉన్నామన్న భరోసా కల్పించాలని అధికారులను కోరారు. వేడుకల్లో సిపి మొక్క నాటారు. పోలీస్ డాగ్స్ ధీర, వీర, ధృవ, భీమ, రాఖీ, తేజ, మౌని, లైకా గౌరవ వందనం సమర్పించాయి. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నార్సింగి సైకిల్ ట్రాక్‌పై ప్రజలతో కలిసి సైక్లింగ్ చేశారు.

కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, పుస్తకాల పంపిణీ, పండ్లు అందజేత, ట్రాఫిక్ అవగాహన, హెల్మెట్-సీట్ బెల్ట్ ధరించినవారికి గులాబీలు-చాక్లెట్లు అభినందనలు వంటి కార్యక్రమాలతో వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి.

కార్యక్రమంలో డిసిపిలు రితిరాజ్, సి.హెచ్. శ్రీనివాస్, టి. అన్నపూర్ణ, ముత్యం రెడ్డి, వై.వి.ఎస్. సుధీంద్ర, సాయి మనోహర్, శోభన్ కుమార్, రంజన్ రతన్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో...

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సైబరాబాద్ 24వ ఆవిష్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు.

పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్ మరియు రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి అభినందించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇలా కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం మరియు కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా, ఘనంగా జరిగింది.

# మహిళా సంఘాలకు భారీ ఆదాయం

- రూ. 6 కోట్ల పెట్టుబడి..రూ. 3 కోట్ల లాభం
- ఇందిరా మహిళా శక్తి ఘన విజయానికి నిదర్శనం : మంత్రి సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : సమ్మక్క-సారలమ్మ మహా జాతర-2026 సందర్భంగా ములుగు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి(ఐఎంఎస్) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లు భారీ ఆదాయాన్ని ఆర్జించాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని 10 మండలాలను కవర్ చేస్తూ మొత్తం 565 ఆదాయ యూనిట్లను ఎస్‌హెచ్‌జీల ద్వారా ఏర్పాటు చేయగా వారు జాతర సమయంలో రూ.3 కోట్లకు పైగా ఆదాయాన్ని సంపాదించారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని మేడారం జాతర ప్రాంగణంలో మహిళా సంఘాలకు అనుకూలమైన ప్రదేశాల్లో షాపులను కేటాయింపు చేశారు. ములుగు జిల్లాలోని పది మండలాలకు చెందిన మహిళా సమాఖ్యల ద్వారా వివిధ రకాల వ్యాపార యూనిట్లు ఏర్పాట్లు చేయించి మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించారు. మంత్రి సీతక్క స్వయంగా ఈ యునిట్లను ప్రారంభించి వారి బిజినెస్ కు విస్తృత ప్రచారం కల్పించారు. ప్రభుత్వ ప్రోత్సాహకం, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించడంతో మహిళలు కూల్ డ్రింక్ సెంటర్లు, చికెన్ సెంటర్లు, ఇప్పపువ్వ లడ్డూ స్టాళ్లు, బ్యాంబూ చికెన్, క్యాంటిన్లు, స్నాక్స్ తదితర దుకాణాలను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించారు. జాతరలో ఏర్పాటు చేసిన స్టాళ్లు, ఇతర వ్యాపార కార్యకలాపాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని ఆర్థికంగా లాభపడ్డారు. ఈ వ్యాపారాల కోసం రూ.6 కోట్ల పెట్టుబడిని బ్యాంకులు, జిల్లా మహిళా సమాఖ్యల ద్వారా సమకూర్చగా.. మొత్తం రూ.9.12 కోట్ల ఆదాయం లభించింది. పెట్టుబడి ఖర్చులు పోగా రూ.3 కోట్లకుపైగా లాభం వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు అవుతున్న ఇందిరా మహిళా శక్తి ఘన విజయానికి ఇది నిదర్శనమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకం, మహిళా సంఘాల పట్టుదల, ఆడ బిడ్డల శ్రమ ఫలితమని అభినందించారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడుతూ స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ఈ ప్రయాణం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు దృఢమైన పునాది వేసిందని మంత్రి ప్రశంసించారు.

# ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

- మార్చి రెండో వారానికల్లా పనులన్నీ పూర్తి చేయాలి
- ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ



హైదరాబాద్ (జనంసాక్షి) : పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు (ఱుం) శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

# పరిశ్రమలలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తం

- అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సీఎస్ సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి12 (జనంసాక్షి) : భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్స డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలకు చెక్ పెడదాం

- పాతబస్తీలో హైడ్రా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- మార్చి నెలనుంచి హైడ్రా తనిఖీలు ముమ్మరం
- నిబంధనలు పాటించకపోతే సీజ్ చేస్తాం : హైడ్రా కమిషనర్




హైదరాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) : ముందు జాగ్రత్తలతో అగ్నిప్రమాదాలకు చెక్ పెడదామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అగ్ని ప్రమాదాలపై పాతబస్తీలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యూ జుల్ఫికర్ తో కలిసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పాల్గొని ప్రసంగించారు. నిప్పుతో ఊహించని ముప్పు ఉంటుందని, 30 సెకెండ్ల సమయంలో మంటలు వ్యాపించే పరిస్థితి ఉంటుందని తెలిపారు. వచ్చేది వేసవి కాలం.. జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని, అగ్ని మాపక నిబంధనలన్నీ తూచా తప్పకుండా అందరూ పాటించాలని సూచించారు. నగరంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను పరిశీలిస్తే నిబంధనలు పాటించకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అందుకే హైడ్రా అగ్ని ప్రమాదాలపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ క్రమంలోనే అవగాహన కార్యక్రమాలను పెద్ద యెత్తున చేస్తూ వస్తోందని తెలిపారు. తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో జనవరి నెలాఖరులో తనిఖీలు చేపట్టి 9 షాపులను సీజ్ చేసినట్టు గుర్తు చేశారు. పలు వ్యాపార సంఘాల వినతుల మేరకు ఒక నెల రోజులు సమయం ఇచ్చామని.. మార్చి నెల రెండో వారం నుంచి తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. నిబంధనలు పాటించకపోతే ఆయా వ్యాపార సముదాయాలను, షాపులను సీజ్ చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

### వేధించడం కాదు.. జాగ్రత్త పడడం..

అగ్ని ప్రమాదాల నేపథ్యంలో హైడ్రా తనిఖీలు చేయడం.. నిబంధనలు పాటించకని వ్యాపార సుముదాయాలను సీజ్ చేయడాన్ని వేధించడంగా భావించవద్దని.. జాగ్రత్త పడడంగా పరిగణించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే తమకు సమాచారం ఇవ్వాలని వ్యాపార సంఘాల ప్రతినిధులతో పాటు.. పౌరులను హైడ్రా కమిషనర్ కోరారు. ప్రజల భద్రతకు హైడ్రా పెద్దపీట వేస్తుందన్నారు. 'వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకోండి.. జాగ్రత్తలు పాటించండి.. మీతో పాటు.. మీ విలువైన వినియోగదారుల భద్రత గురించి ఆలోచించండి' అని హైడ్రా కమిషనర్ చెప్పారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన అగ్ని ప్రమాదాల వీడియోలు, రెస్క్యూ ఆపరేషన్లు, అగ్ని ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలకు ఎవరు బాధ్యులు అనేది గ్రహించాలని చార్మినార్ ఎమ్మెల్యే జల్ఫికర్ అన్నారు. ప్రమాదాలు జరగక ముందే అప్రమత్తమవ్వాలని సూచించారు. రంజాన్ మాసం వ్యాపారాలు జరుగుతాయి స్టాకును భద్రపరిచినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికి వారు చెక్ చేసుకోవాలని సూచించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్ఎఫ్వో జయప్రకాష్, డీఎఫ్‌వోలు యజ్ఞ నారాయణ, వెంకన్, విద్యుత్ విభాగం అధికారి ఏవీ రామారావు, సిటీ ప్లానర్ శ్రీనివాస్ రెడ్డితో పలు విభాగాలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు

- అర్హులందరికీ పోషకాహారం అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు
- టేక్ హెం రేషన్ విధానంలో సరకులు అందజేసేలా ప్రతిపాదనలు



హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో వలస కార్మికులు అధికంగా నివసించే ప్రాంతాలు, బస్తీలు, స్లమ్ ప్రాంతాల్లో అంగన్‌వాడీ సేవలు అందని అర్హుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రారంభించింది. భవనాల కొరత, సాంకేతిక సమస్యలు, అలాగే కొత్త అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు పై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల నేపథ్యంలో మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు దిశగా తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ కసరత్తులు ప్రారంభించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కలిపి ప్రస్తుతం 2,364 అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. అయితే శాఖ నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో హెచ్ఎండీఏ పరిధిలోని 274 కవర్ కాని బస్తీల్లో 25,310 మంది అర్హులైన చిన్నారులు, గర్భిణీలు, బాలింతలను గుర్తించారు. అంగన్‌వాడీ కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో వీరికి పోషకాహార సేవలు సక్రమంగా అందడం లేదని వెల్లడైంది. అధిక జనసాంద్రత, తరచు వలసలు, నిబంధనల పరిమితులు, బస్తీల్లో భవనాల లభ్యత లేకపోవడం, సాంకేతిక అడ్డంకులు వంటి కారణాల వల్ల కొత్త అంగన్‌వాడీ కేంద్రాల స్థాపనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో "ఏ ఒక్క అర్హుడు కూడా నష్టపోకూడదు, పోషకాహారానికి ఆటంకం కలగకూడదు" అని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. టేక్ హోం రేషన్ విధానంలో అర్హుల నివాసాలకే సరుకులు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో బాలమృతం, పాలు, స్నాక్స్, కోడి గుడ్లు, బియ్యం తదితర పోషకాహార పదార్థాలను పంపిణీ చేయనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా 274 స్లమ్ ప్రాంతాలను కవర్ చేస్తూ 37 వాహనాలను అద్దెకు తీసుకుని మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.60,000 అద్దె చెల్లించనున్నారు. జిల్లా వారీగా హైదరాబాద్‌లో 7, మేడ్చెల్-మల్కాజిగిరిలో 15, సంగారెడ్డిలో 1, రంగారెడ్డిలో 14 వాహనాలను వినియోగించనున్నారు. ఈ మొబైల్ కేంద్రాలను సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా నిర్వహిస్తారు. మొబైల్ అంగన్‌వాడీ వాహనాల ద్వారా ఆయా ప్రాంతాల్లోని అర్హులకు పోషకాహారాన్ని అందచేయనున్నారు. ఈ కార్యక్రమం అమలుకు సంవత్సరానికి సుమారు రూ.4 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే మొబైల్ అంగన్‌వాడీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా పోషకాహార సేవలు అర్హులందరికి అందాలని, సాంకేతిక సమస్యలతో ఏవరూ నష్టపోకూడదన్న లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

- పెండింగ్ మొత్తాలను అందించండి : మంత్రి సీతక్క

హైదరాబాద్ (జనంసాక్షి) : గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం కింద కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ. 387 కోట్లు విడుదల చేసింది. ఇదివరకే మొదటి విడతగా రూ. 259.36 కోట్లు విడుదల చేసిన కేంద్రం, తాజా విడతతో కలిపి ఇప్పటివరకు మొత్తం రూ. 646.36 కోట్లు తెలంగాణ రాష్ట్రానికి అందించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తిచేసి, కేంద్ర ప్రభుత్వం కోరిన అన్ని విధాల సమాచారం, నిధుల వినియోగ వివరాలను సమర్పించిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా ఈ నిధులు విడుదలైనట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, గ్రామీణ రహదారుల మెరుగుదల వంటి పనులకు ఈ నిధులను వెచ్చించనున్నారు. అయితే 15వ ఆర్థిక సంఘం కింద తెలంగాణకు మొత్తం సుమారు రూ. 3,000 కోట్ల వరకు నిధులు రావాల్సి ఉండగా, ఇప్పటికీ సుమారు రూ. 2,400 కోట్ల వరకు నిధులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. గ్రామాల సమగ్రాభివృద్ధి, స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం దృష్ట్యా పెండింగ్ నిధులను ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# 15న సంత్ సేవాలాల్ జయంతి

హైదరాబాద్, ఫిబ్రవరి12 (జనంసాక్షి) : ఈ నెల 15 వ తేదీ ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్లో ఉన్న బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్లో లంబాడీ గిరిజనుల సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఘనంగా జరగనుంది. ఈ జయంతి ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రానికి చెందిన అందరు గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కార్పొరేటర్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీ గిరిజన సాంప్రదాయ పద్ధతి ప్రకారం సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్ర మాలు, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భాన్ని మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి అప్పటి వరకు వేడుకలకు ఖర్చు పెడుతున్న రూ. కోటిని రూ. రెండు కోట్లుగా రెట్టింపు చేయడ మే కాకుండా బంజారా ఉద్యోగులకు ఉత్స వాలు జరుపుకోవడానికి వీలుగా 15న స్పెషల్ లీవ్ శాంక్షన్ చేశారని గుర్తు చేశారు. ఈ నెల 15 నుంచి 21 వరకు అన్ని జిల్లాలలోని అన్ని ఎమ్మెల్యే నియోజక వర్గాలలో జరుగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకై రాష్ట్ర ప్రభుత్వం రూ. రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు.



## సింగరేణి సీఎండీగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు

హైదరాబాద్, ఫిబ్రవరి12 (జనంసాక్షి) : సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు, సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## కోనసీమ జిల్లాలో అగ్నిప్రమాదం

- 11 తాటాకు పూరిళ్లు దగ్ధం

అంబేద్కర్ కోనసీమ, ఫిబ్రవరి12 (జనంసాక్షి) : మామిడికుదురు మండలంలోని ఆల్ క్యాస్ట్ కాలనీలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 తాటాకు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం వల్ల 13 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మరికొన్ని ఇళ్లకు మంటలు వ్యాపించకుండా త్వరితగతినే మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో 13 కుటుంబాలకు చెందిన విలువైన గృహోప కరణాలు, వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఓ వ్యక్తి గ్యాస్ సిలిండర్ వెలిగించే సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. అగ్నిమాపక శాఖ అధికారులు ప్రస్తుతం ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పరిహారం, పునరావాసం కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

# బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు ఉండేలా చర్యలు

- విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా రవాణా శాఖ,ఆర్టీసీ కార్యాచరణ
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ (జనంసాక్షి) : బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు ఉండేలా చర్యలు తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు, విడుదలైన నిధులు, చేసిన ఖర్చులు ఇంకా పెండింగ్ లో ఉన్న అంశాలపై బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖలపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ వేర్వేరు సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖలో 2025-26 లో బడ్జెట్ కేటాయింపులు నిధుల విడుదల విద్యార్థుల స్కాలర్ షిప్ లు , బీసీ హాస్టల్ నిర్వహణ , స్టడీ సర్కిల్ ల్లో శిక్షణ , బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్, కళ్యాణ లక్ష్మి, రజక , నాయి బ్రాహ్మణ ల ఉచిత విద్యుత్ , కాటమయ్య రక్షణ కవచాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పథకాలకు నిధుల విడుదల లో ఇబ్బందులు లేవని సక్రమంగా లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. 2026-27 బడ్జెట్ లో చేర్చాల్సిన అంశాలు ,ప్రతిపాదనల పై అధికారులకు పలు సూచనలు చేశారు. బలహీన వర్గాలకు జీవన ప్రమాణాలు ఆర్థిక వృద్ధి సాధించేలా బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టాలని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న బడ్జెట్ సన్నాహన సమావేశంలో ఈ అంశాలపై చర్చించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రవాణా శాఖ ఆర్టీసీ లో విజన్ 2047 కి అనుగుణంగా చేర్చిన అంశాలపై కార్యచరణ ముందుకు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖలో స్థలాలు ఉండి కార్యాలయాలు లేని వాటికి సొంత భవనాలు నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆర్టీసీలో పెండింగ్ అంశాలు ,కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగ నియామకాలు తదితర అంశాలపై చర్చించారు. సమీక్షా సమావేశం లో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, ఎంజేపి సెక్రటరీ సైదులు, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య బీసీ సంక్షేమ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370